మా కలం.. మీ గళం..

RNI : APTEL/ 2017/74310

# మన గళం

దిన పత్రిక

విజయవాడ పోలీసుల

## వినూత్న చర్యలు




2లో..

పబ్లిషర్స్ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ  ఎడిటర్ : నంద కిషోర్  సంపుటి : 08  సంచిక : 62  మంగళవారం  05 - 08 - 2025  పేజీలు: 8  వెల: 4






## అర్హులకు ఇళ్ల పట్టాలు అందించాలి

### - మంత్రి టీజీ భరత్

మనగళం, కర్నూలు సిటీ : కర్నూలు నియోజకవర్గంలో అర్హులం దరికీ ఇళ్ల పట్టాలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ తెలిపారు. నగరంలోని స్టేట్ గెస్ట్ హౌస్ లో ఆయన రెవెన్యూ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నగరంలో అర్హులకు ఇళ్ల పట్టాలు ఇళ్ల స్థలాల విషయంపై చర్చించారు. అమీర్ హైదర్ ఖాన్ నగర్, కారల్మార్క్స్ నగర్, బుధవారం పేట, జగన్నాథ గట్టుపై టిడ్కో ఇళ్లతోపాటు నగరంలోని వివిధ ప్రాంతాల్లో నివాసం ఉంటున్న ప్రజలు ఇళ్ల పట్టాలు లేనిచో వారికి పట్టాలు ఇచ్చే విషయంపై తగిన చర్యలు తీసుకో వాలని అధికారులను ఆదేశించారు. కర్నూల్లో ఇళ్ల పట్టాల సమస్యలన్నీ పరిష్కరించాలన్నారు. ప్రభుత్వ క్వార్టర్స్ గురించి ఆరా తీశారు. ఖాళీగా ఉన్న వాటిని ఇతరులు ఆక్రమించకుండా తగిన చర్యలు తీసుకోవాలని మంత్రి చెప్పారు. సమావేశంలో డీఆర్ఓ వెంకట నారాయణమ్మ, కర్నూల్ రూరల్ ఎమ్మా ర్వో రమేష్ బాబు, అర్బన్ ఎమ్మార్వో రవికుమార్, కల్లూరు ఎమ్మార్వో ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ఏకైక భారత ప్రతినిధిగా భాజపా అధికార ప్రతినిధి

## డాక్టర్ వినూష రెడ్డి ఎంపిక

- రాజ్యాంగ పరంగా చట్టసభల్లో మహిళలకు అవకాశం ఇచ్చిన ఘనత భాజపాదే - రాజ్యసభ మాజీ సభ్యుడు టి.జి.వెంకటేష్



(మన గళం,కర్నూలు ప్రత్యేక ప్రతినిధి) : రాజకీయాల్లో, సమాజంలో మహిళల పాత్ర పై అమెరికాలో నిర్వహిస్తున్న ప్రతిష్టాత్మక ఇంటర్నేషనల్ విజిటర్ లీడర్ షిప్ కార్యక్రమానికి )భారతీయ జనతా పార్టీ ఆంధ్ర ప్రదేశ్ అధికార ప్రతినిధి డాక్టర్ బి.వినూష రెడ్డిని భారత ప్రతినిధిగా ఎంపిక చేసారని భారతీయ జనతా పార్టి నేత,రాజ్యసభ మాజీ సభ్యుడు టి.జి.వెంకటేష్ చెప్పారు. సోమవారం నగరంలోని స్థానిక మౌర్యాఇన్ హెూటల్ లోని పరిణయ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అమెరికా డిపార్టుమెంటు అఫ్ స్టేట్ నిర్వహిస్తున్న ఈ ఐవిఎల్ పి కార్యక్రమం భావి ప్రపంచ నాయకుల మధ్య పరస్పర అవగాహనకు, భావజాల మార్పిడికి ప్రధాన వేదికగా నిలుస్తుందన్నారు. ఈ సంవత్సరం నిర్వహిస్తున్న బహుళ ప్రాంతీయ సమావేశానికి ప్రపంచ వ్యాప్తంగా ఎంపిక చేయబడ్డ 20 మంది విశిష్ట మహిళా నాయకురాల్లలో ఏకైక భారత ప్రతినిధి డాక్టర్ బి.వినూష రెడ్డియే నన్నారు. ఈ కార్యక్రమంలో జపాన్, జర్మనీ, పోలాండ్, అర్జెంటినా, ఉక్రెయన్, బల్గేరియ, సింగపూర్, లెబనాన్, ఇరాక్, సౌత్ కొరియా, సౌత్ ఆఫ్రికా, తైవాన్ దేశాల ప్రతినిధులు పాల్గొంటున్నారన్నారు. ఈ మూడు వారాల కార్యక్రమం ఆగష్టు నెల 11వ తేది నుండి 30వ తేది మధ్య నిర్వహించబడుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ ఐ.వి.ఎల్.పి. పూర్వ ప్రతినిధుల సమూహంలో భారత దేశపు ప్రముఖ నాయకుల్లో ప్రస్తుత ప్రధాని నరేంద్ర మోది ,దివంగత ప్రధానులు మోరార్జీ దేశాయ్, అటల్ బిహారి వాజ్ పాయ్, ఇందిరా గాంధీ లాంటి విశిష్ట వ్యక్తులు. వివిధ ఇతర దేశాధినేతలు, నోబెల్ ప్రైజ్ గ్రహీతలు కూడా పాల్గొన్నారన్నారు. ఈ కార్యక్రమం అమెరికా లోని చట్ట సభల సభ్యులు ,విధాన పరమైన సంస్థలు, మేధో వర్గం, విశ్వవిద్యాలయాలు, పౌర సమాజ సంస్థల్లో విలువైన సమాచార ,పాలనకు సంబంధించిన, సమాచార మార్పిడికి వీలు కల్పిస్తుందన్నారు. ప్రస్తుత ప్రధాన మంత్రి నరేంద్ర మోది నాయకత్వంలో మహిళల అభివృద్ధికి అన్ని రంగాల్లో పెద్ద పీట వేస్తున్న తరుణం లో డాక్టర్ వినీషా రెడ్డి ఎంపిక జరిగిందన్నారు. రాజ్యాంగ పరంగా చట్టసభల్లో మహిళలకు అవకాశం ఇచ్చిన ఘనత బీజేపీ

2 లో..



పవన్ కల్యాణ్

## ప్రయోగం సక్సెస్


- ఆంధ్రప్రదేశ్‌లో కుంకీ ఏనుగుల తొలి ఆపరేషన్ విజయవంతం
- ఏనుగుల మందను తరిమేసిన కుంకీ ఏనుగులు

మన గళం, అమరావతి : ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఎన్నో ఏళ్ల సమస్యకు చెక్ పెట్టారు.. ఆంధ్రప్రదేశ్‌లో కుంకీ ఏనుగుల తొలి ఆపరేషన్ విజయవంతమైంది. చిత్తూరు జిల్లా పలమనేరు ప్రాంతంలో ఏనుగుల గుంపును కట్టడి చేసి తిరిగి అడవిలోకి తరిమేశారు. చిత్తూరు, తిరుపతి, అల్లూరి, మన్యం జిల్లాల్లో ఏనుగులు పంట పొలాలను నాశనం చేస్తున్నాయి. పంటల్ని కాపాడుకునే ప్రయత్నంలో పొలాల వైపు వెళ్లిన రైతులపై కూడా దాడి చేసి చంపేస్తున్నాయి. ఈ క్రమంలో ఏనుగుల్ని కట్టడి చేయడానికి కర్ణాటక నుంచి కుంకీ ఏనుగుల్ని తీసుకురావాలని పవన్ కళ్యాణ్ నిర్ణయం తీసుకున్నారు.. వెంటనే కర్నాటక ప్రభుత్వాన్ని ఒప్పించి ఏనుగుల్ని తీసుకొచ్చారు. మొట్టమొదటిసారిగా చిత్తూరు జిల్లా పలమనేరు అడవి

2 లో..

## రాష్ట్ర స్థూల ఉత్పత్తిపై సీఎం చంద్రబాబు సమీక్ష

- 2029 నాటికి తలసరి ఆదాయం రూ. 5.42 లక్షలకు పెంచాలని లక్ష్యం



మన గళం, అమరావతి : పీపుల్ (ప్రజలు), విజన్ (దార్శనికత), నేచర్ (ప్రకృతి), టెక్నాలజీ (సాంకేతికత) అనే నాలుగు అంశాలకు ప్రాధాన్యత ఇస్తూ పాలన సాగిస్తేనే అత్యుత్తమ ఫలితాలు సాధించగలమని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే లక్ష్యంగా ప్రభుత్వ ప్రణాళికలు ఉండాలని ఆయన అధికారులకు దిశానిర్దేశం చేశారు. సోమవారం సచివాలయంలో రాష్ట్ర స్థూల ఉత్పత్తి (జీఎస్‌డీపీ), కీలక పనితీరు సూచికలపై (కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్) ప్రణాళికా శాఖ సహా పలువురు ఉన్నతాధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో చంద్రబాబు మాట్లాడుతూ, "ప్రజలనే కేంద్రంగా చేసుకొని, భవిష్యత్ విజన్‌తో స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక లక్ష్యాలను

2 లో..

## గుంటూరులో పెరిగిన వాయు కాలుష్యం

- నానాటికీ తగ్గిపోతున్న గాలి నాణ్యత - గతేడాది 63 ఈ ఏడాది 68.5 మైక్రో గ్రాములు

మన గళం డెస్క్ : రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో వాయు కాలుష్యం పెరుగుతోంది. అదృశ్య గరళంలా ఇది నానాటికీ సమస్యలను పెంచుతోంది. దీనివల్ల జనాభాలో సగం కంటే ఎక్కువ మంది ప్రత్యక్షంగా వాయు కాలుష్యం బారినపడుతున్నారు. ఇప్పటి వరకు గాలి కాలుష్యమంటే మహానగరాలకే పరిమితం అనుకునేవారు. ఇప్పుడా ఆ పరిస్థితి పట్టణాల్లోనూ మొదలైంది. మరోవైపు సాధారణ పౌరులతో పాటు, పిల్లలు, వృద్ధులు, దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలు, శ్వాసకోస సమస్యలతో బాధపడుతున్నవారికి ఇది హెచ్చరికేనని నిపుణులు అభిప్రాయపడుతున్నార్ను



2 లో..

### గుంటూరులో పెరిగిన
# వాయు కాలుష్యం



గుంటూరులో వాయు కాలుష్యం నానాటికీ పెరుగుతోంది. రోజురోజుకి తగ్గిపోతున్న గాలి నాణ్యతతో సగటు నగరవాసి ఉక్కిరిబిక్కిరి అవుతున్న పరిస్థితి ఏర్పడుతోంది. సరైన పర్యవేక్షణ లేకపోవడం, ప్రజల్లో అవగాహన కొరవడడం, వెరసి కాలుష్య కారకాలు వాతావరణంలో విపరీతంగా కలుస్తున్నాయి. దీంతో స్వచ్ఛత కరవై ప్రజలకు అనారోగ్య పరిస్థితులు ఏర్పడడానికి కారణంగా మారుతోంది. గత సంవత్సరంతో పోల్చితే ఈ ఏడాది ఐదు మైక్రో గ్రాములు పెరగడం గమనార్హం. గుంటూరు రాజధాని ప్రాంతంలో కీలకమైన నగరం. ఇక్కడ సుమారు 10 లక్షల మందికి పైగా జనాభా నివసిస్తున్నారు. వాహనాల సంఖ్య పెరగడ, గుంతలమయంగా మారిన రహదారులు, పెరుగుతున్న ట్రాఫిక్ ఇలా చెప్పుకుంటూపోతే ఎన్నో కారణాలు ఉన్నాయి. 2019లోనే ఈ పరిస్థితి గుర్తించగా అప్పట్లో ఎన్‌జీటీ ఆదేశాల మేరకు సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు (సీపీసీబీ) సమస్యపై దృష్టి పెట్టింది. నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రాం (ఎన్‌సీఏపీ) ద్వారా బాధిత నగరాల్లో 2029 కల్లా 70 శాతం నుంచి 80 శాతం మేర కాలుష్య స్థాయిలను తగ్గించాలనే లక్ష్యంతో ప్రత్యేక ప్రణాళికలు రూపొందించింది. ఆ కోవలోనే గుంటూరు నగరంలోనూ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో నాలుగుచోట్ల ఎన్ఏఎంపీ (నేషనల్ ఎయిర్ క్వాలిటీ మోనిటరింగ్ ప్రోగ్రాం) స్టేషన్లు ఏర్పాటు చేసి గాలి నాణ్యత పరిశీలిస్తున్నారు.

# పవన్ కల్యాణ్ ప్రయోగం సక్సెస్

ప్రాంతంలో కుంకీ ఏనుగులు గస్తీ నిర్వహించాయి. పలమనేరు అడవిలో 8 ఏనుగుల గుంపు సంచారంతో అటవీ శాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. కృష్ణ, జయంత్, వినాయక్ అనే కుంకీ ఏనుగులను ఆ ప్రాంతానికి తరలించారు. కుంకీ ఏనుగుల్ని తీసుకెళ్లారు.. శిక్షకులు వాటికి తగిన సూచనలు చేశారు.టేకుమంద ప్రాంతంలో ఏనుగుల గుంపు కనపడింది.. కుంకీ ఏనుగులు వాటిని పంట పొలాల వైపు రాకుండా అడ్డుకున్నాయి.. వాటిని అడవిలోకి మళ్లించాయి.

### ఢిల్లీ-విజయవాడ ఎయిర్ విస్తారా
# విమానంలో సాంకేతిక లోపం



### – దిల్లీ నుంచి విజయవాడకు బయలుదేరాల్సిన ఎయిర్ విస్తారా విమానం
### – రన్ వే పై ఉన్న సమయంలో విమానంలో సాంకేతిక లోపం
### – విమానంలోనే మూడు గంటలకు పైగా ప్రయాణికుల నిరీక్షణ
### – అదే విమానంలో ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బట్టు దేవానంద్

మన గళం, విజయవాడ : దిల్లీ నుంచి విజయవాడకు బయలుదేరాల్సిన ఎయిర్ విస్తారా విమానంలో సాంకేతిక సమస్య తలెత్తడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఉదయం 9:30 గంటలకు షెడ్యూల్ ప్రకారం టేకాఫ్ కావాల్సిన ఈ విమానం రన్‌వేపై ఉన్నప్పుడు సమస్య తలెత్తింది. ముందుకు కదులుతున్న విమానాన్ని అకస్మాత్తుగా వేగం తగ్గించి పక్కకు తీశారు. దీంతో, సుమారు 160 మందికి పైగా ప్రయాణికులు మూడు గంటలకు పైగా విమానంలోనే నిరీక్షించవలసి వచ్చింది. మధ్యాహ్నం 12 గంటల తర్వాత ప్రయాణికులను విమానం నుంచి దింపి ప్యాసింజర్ లాంజ్‌కు తరలించారు. ఈ విమానంలో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బట్టు దేవానంద్ కూడా ప్రయాణిస్తున్నారు. సాంకేతిక లోపం గురించి సిబ్బంది సరైన సమాచారం ఇవ్వకపోవడంతో పాటు, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకపోవడంతో ప్రయాణికులు అసహనం వ్యక్తం చేశారు. సిబ్బంది సరిగ్గా స్పందించడం లేదని, ఎన్నిసార్లు అడిగినా సమాధానం ఇవ్వడం లేదని ప్రయాణికులు ఆరోపించారు. ఈ ఘటన విజయవాడకు ప్రయాణించే వారిలో ఆందోళన కలిగించింది.ఇవ్వడం లేదని ప్రయాణికులు ఆరోపించారు.

# ఏకైక భారత ప్రతినిధిగా భాజపా అధికార ప్రతినిధి డాక్టర్ వినూష రెడ్డి ఎంపిక





పార్టీదేనన్నారు. అమెరికాలో ప్రజాస్వామ్యం తక్కువగా ఉంటుందని, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఎప్పుడు ఏమి మాట్లాడతారో అర్థం కాదన్నారు. మన ప్రజాస్వామ్యం గురించి వారికి తెలిసే విధంగా మాట్లాడాలని సూచించారు. గత ప్రభుత్వంలో దేవాలయాల విధ్వంసం జరిగిందని, అలాగే ప్రశ్నించిన వారిపై కేసులు పెట్టారన్నారు. దేవాలయాలపై దాడులు చేసిన వారిని కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. లేకపోతే అక్టోబర్ రెండు నుంచి ఉద్యమానికి శ్రీకారం చుడతామని హెచ్చరించారు. బీజేపీ రాయలసీమ డిక్లరేషన్ ను మళ్ళీ తెరమీదకు తెస్తామని ఆయన స్పష్టం చేశారు. చట్ట సభల్లో మహిళలకు 33% రిజర్వేషన్ లాంటి గొప్ప కార్యక్రమాల ద్వారా రాజకీయాలలో , ప్రభుత్వంలో మహిళల భాగ్యస్వామ్యం పెరగడానికి మోదీ ప్రభుత్వం సంస్కరణలు తెచ్చిందన్నారు. కార్యక్రమంలో ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి వాల్మీకి,హైకోర్టు న్యాయవాది పురుషోత్తంరెడ్డి, ,భాజపా జిల్లా అధ్యక్షుడు రామక్రిష్ణ, భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నగరూరు రాఘవేంద్ర, రాష్ట్ర నాయకురాలు గీతామాధురి, జిల్లా కార్యదర్శి మాలతి, తదితరులున్నారు.

**ఇది..నాకొక అరుదైన అవకాశం**

**– డాక్టర్ బి.వినూష రెడ్డి :** ఈ అంతర్జాతీయ కార్యక్రమానికి ఎంపిక కావడం వినమ్రతాపూర్వకంగా గొప్ప అవకాశం గా భావిస్తున్నానని డాక్టర్ బి.వి.వినూష రెడ్డి అన్నారు. గొప్ప ధార్శనికుడైన నరేంద్ర మోది నాయకత్వంలో, ప్రభుత్వంలో అన్ని రంగాల్లో మహిళల భాగ్యస్వామ్యం పెరగడానికి ఇస్తున్న ప్రోత్సహానికి ఇది నిదర్శనమని ఆమె చెప్పారు. తాను పార్టీలో చేరిన నాటి నుండి గుర్తింపునిచ్చి, ప్రతి విషయంలో మార్గ నిర్దేశనం చేసి అనేక అవకాశాలను కల్పించిన భారతీయ జనతా పార్టీకీ ,కేంద్ర , రాష్ట్ర, జిల్లా నాయకత్వాలకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రోత్సాహమే ఈ అంతర్జాతీయ కార్యక్రమాల్లో పాల్గొనే అవకాశాన్ని కల్పించిందన్నారు. ఇది కేవలం వ్యక్తి గత గౌరవం మాత్రమే కాదు, బీజేపీ ఏ విధంగా కొత్త వారికి అవకాశాలు కల్పిస్తుందో, ప్రత్యేకించి అంతర్జాతీయ సమావేశాల్లో మహిళా నాయకురాల్లు పాల్గొని మన భారతీయ విలువలను పెంపొందించడానికి ఎలా కృషి చేస్తుందో అనే దానికి ఇది ఒక నిదర్శనమన్నారు.

# రాష్ట్ర స్థూల ఉత్పత్తిపై సీఎం చంద్రబాబు సమీక్ష



నిర్దేశించుకోవాలి. పర్యావరణానికి హాని కలగకుండా, టెక్నాలజీని సమర్థవంతంగా వినియోగించుకుంటూ పాలన సాగించాలి. ఈ నాలుగు సూత్రాలను సమన్వయం చేసుకుంటూ పనిచేస్తే అద్భుతమైన ఫలితాలు వస్తాయి అని పేర్కొన్నారు. రానున్న ఆగస్టు 15వ తేదీ నుంచి 700 రకాల ప్రభుత్వ సేవలను ఆన్‌లైన్‌లో అందుబాటులోకి తీసుకురావాలని సీఎం అధికారులను ఆదేశించారు. పాలనలో పారదర్శకత, వేగాన్ని పెంచేందుకు టెక్నాలజీని గరిష్ఠంగా వాడుకోవాలని సూచించారు. 2029 నాటికి రాష్ట్ర తలసరి ఆదాయాన్ని రూ. 5.42 లక్షలకు చేర్చాలని లక్ష్యంగా నిర్దేశించారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి ఇది రూ. 3,47,871గా ఉండాలని స్పష్టం చేశారు.

**– ప్రతి శాఖకు పనితీరు ఇండికేటర్లు**

ప్రతి ప్రభుత్వ విభాగం తమ పనితీరును కొలిచేందుకు నిర్దిష్ట ఇండికేటర్లను ఏర్పాటు చేసుకోవాలని చంద్రబాబు ఆదేశించారు. నీతి ఆయోగ్ తరహాలో రాష్ట్ర ప్రణాళికా విభాగం అన్ని శాఖలను ముందుకు నడిపించాలన్నారు. “రాష్ట్ర స్థూల ఉత్పత్తి పెరిగితేనే ప్రజలకు సంక్షేమం, అభివృద్ధిని అందించగలం. వ్యవసాయం, మైనింగ్ వంటి రంగాల్లో ఉత్పత్తులకు విలువ జోడింపుపై (వాల్యూ ఎడిషన్) దృష్టి సారించాలి” అని ఆయన సూచించారు. ప్రస్తుతం ఉద్యానవన పంటల ద్వారా రూ. 1,26,098 కోట్లు, ఆక్వా ద్వారా రూ. 1.12 లక్షల కోట్ల జీవీఏ వస్తున్నట్లు అధికారులు సీఎంకు వివరించారు.

**– మనకు మనమే తెలివైన వాళ్లమని అనుకుంటే ఎలా?**


“కేవలం 60 లక్షల జనాభా, పరిమితమైన వనరులతో సింగపూర్ దేశం అంతర్జాతీయంగా విజయాలు సాధిస్తోంది. భారత్ లో 140 కోట్లకు పైగా జనాభా, అపారమైన వనరులతో చాలా విజయాలు సాధించే అవకాశం ఉంది. బయటి ప్రపంచం చూడకుండా మనకు మనమే తెలివైన వాళ్లని భావించుకోవడం సరికాదు. ఆర్టీజీఎస్ ద్వారా వచ్చే సమాచారాన్ని క్రోడీకరిస్తే అది అతిపెద్ద సంపద అవుతుంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా ఆ సమాచారాన్ని విశ్లేషించి వినియోగించుకుని ప్రభుత్వ శాఖల సామర్థ్యాన్ని పెంచుకునే అవకాశముంది. అలాగే ప్రతీ త్రైమాసికానికీ సాధిస్తున్న పురోగతిపై ప్రభుత్వ శాఖలు సమీక్షించుకోవాలి” అని సీఎం చంద్రబాబు సూచించారు. కుటుంబాన్ని ఒక యూనిట్‌గా తీసుకొని వారి ఆర్థిక, ఆరోగ్య వివరాలను నమోదు చేయాలని, ప్రభుత్వ పథకాలతో పాటు వారి ఆదాయం పెరిగేలా చూడాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఈ సమీక్షలో మంత్రి పయ్యావుల కేశవ్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# విజయవాడ పోలీసుల వినూత్న చర్యలు

### – విజయవాడలో బెంబేలెత్తించే ట్రాఫిక్‌ను గాడిన పెట్టేందుకు పోలీసుల చర్యలు

మన గళం, విజయవాడ : విజయవాడలో బెంబేలెత్తించే ట్రాఫిక్‌ను గాడిన పెట్టేందుకు పోలీసులు వినూత్న చర్యలు తీసుకుంటున్నారు. ఇంటెలిజెన్స్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ సిస్టంతో జంక్షన్ల వద్ద ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు చేపడుతున్నారు. మైక్‌ల ద్వారా సూచనలు ఇస్తూ క్రమబద్ధీకరిస్తున్నారు. ఇక తాజాగా రద్దీపై నిఘా ఉంచేందుకు ‘అస్త్రం’ యాప్‌ను తీసుకొచ్చారు. ఈ ‘అస్త్రం’ యాప్ ప్రత్యేకత ఏంటంటే: విజయవాడ నగరంలోని ట్రాఫిక్ సమాచారం తెలుసుకునేందుకు పోలీస్ యంత్రాంగం ఈ అస్త్రం యాప్‌ను రూపొందించారు. నగరంలో ఎక్కడైనా వాహనాలు నిలిచిపోతే ఈ యాప్‌కి తక్షణం సమాచారం వస్తుంది. 300 మీటర్ల వరకు వాహనాలు నిలిచిపోతే ‘మోడరేట్’, 300 నుంచి 500 మీటర్ల వరకు వాహనాలు నిలిచిపోతే ‘హై’ లెవల్ అని, 500 మీటర్ల మేర ట్రాఫిక్ నిలిచిపోతే ‘సివియర్’ అని మెసేజ్ చూపిస్తుంది. ఈ సందేశాలకు సంబంధిత ప్రాంతాల ట్రాఫిక్ సీఐలు, ఇతర యంత్రాంగం తక్షణం స్పందిస్తారు. ‘మోడరేట్’ లెవల్‌లో ఉన్నప్పుడే ఆ ప్రాంతానికి హుటాహుటిన చేరుకుంటారు. ‘మోడరేట్’ లెవల్ ట్రాఫిక్‌ను ‘హై’ వరకు చేరకుండా ఉండేలా చర్యలు తీసుకుంటారు.

అస్త్రం యాప్ పంపించే సమాచారాన్ని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో విశ్లేషిస్తారు. దీని కోసం ‘వెర్టికల్ మేసేజ్ సిస్టం’ అందుబాటులోకి తీసుకొచ్చారు. ప్రతి 15 నిమిషాలకు ఒకసారి ట్రాఫిక్ వివరాలు రికార్డు అవుతూ ఉంటాయి. ఏదైనా ప్రాంతంలో తరచూ వాహనాలు నిలిచిపోతుంటే అందుకు గల కారణాలను అన్వేషిస్తారు. ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం కనుగొంటారు. ధర్నా, ర్యాలీ, ఆగిపోయిన వాహనం ఇలా తదితర విషయాలను నమోదు చేస్తారు. ట్రాఫిక్ క్లియర్ అయిన తర్వాత ఆ ఫొటో తీసి దాన్ని సైతం అప్‌లోడ్ చేస్తారు. గణనీయంగా తగ్గిన ట్రాఫిక్ జామ్‌లు: అస్త్రం యాప్ ద్వారా నిఘా ఉంచడంతో విజయవాడలో ట్రాఫిక్ జామ్‌లు గణనీయంగా తగ్గినట్లు తెలుస్తోంది. జనవరి నుంచి మార్చి వరకు చూస్తే ట్రాఫిక్ జామ్ అయ్యే ప్రాంతాలు తగ్గాయి. అయితే ఏప్రిల్, మే నెలల్లో మాత్రం భారీగా పెరిగింది. ఏప్రిల్‌లో జాతీయస్థాయిలో పలు పోటీ పరీక్షలు ఎక్కువగా ఉండటంతో వాహనాల రాకపోకలు పెరిగినట్లు పోలీసులు భావిస్తున్నారు. అందువలనే వాహనాలు ఎక్కువగా నిలిచిపోయాయని తెలుస్తోంది. అదే విధంగా మే నెలలో అకాల వర్షాల కారణంగా పలు చోట్ల వర్షపు నీరు నిలిచిపోవడం వలన ట్రాఫిక్ జామ్ అయ్యింది. ట్రాఫిక్ నియంత్రణకు ముందస్తు ప్రణాళిక: విజయవాడ నగరంలోని ఫంక్షన్ హాళ్ల వివరాలను ఈ అస్త్రం యాప్‌లో పొందుపరిచారు. ఏదైనా ప్రాంతంలో కార్యక్రమం జరుగుతుంటే ముందు గానే నిర్వాహకులు అందుకు సంబంధించిన వివరాలను యాప్?లో నమోదు చేస్తారు. కార్యక్రమానికి ఎన్ని వాహనాలు వస్తాయి వీఐపీల వివరాలు ఇలా అన్నీ ఇందులో ఉంచుతారు. తద్వారా పోలీసులు ఇబ్బందులు తలెత్తకుండా ట్రాఫిక్ మళ్లింపులు వంటి జాగ్రత్తలు తీసుకునేందుకు వీలుంటుంది. ముందుగానే సమాచారం రావడంతో ట్రాఫిక్ జామ్‌లు గణనీయంగా తగ్గినట్లు తెలుస్తోంది.



మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

# స్నేహ బంధం...ఎంత మధురం





(మన గళం,కర్నూలు ప్రత్యేక ప్రతినిధి) : కుల, మతాలకు, పార్టీలు, వర్గాలకు.. అతీతమైంది ఒక్క స్నేహబంధమేనని వారు నిరూపించారు. ప్రాంతీయ విభేదాలు, ఆర్థిక అసమానతలు..ఆ మధుర బంధం ఎదుట...ఏ మాత్రమూ పని చేయవని వారు మరోసారి చాటి చెప్పారు.64 ఏళ్లు గడిచిపోయి, 65వ వసంతంలోకి అడుగిడబోతోన్న తమ మిత్రుడిని ప్రత్యక్ష్యంగా కలిసి, నేరుగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపేందుకు పట్టణాలు, నగరాలు.. కాదు.. వారందరూ.. ఏకంగా... రాష్ట్రాలే... దాటారు. ఈ క్రమంలో వ్యయ,ప్రయాసలన్నవి వారిని నిలువరించనే..లేదు. వారి అభిమతమొక్కటే..గతేడాది కలిసిన తమ మిత్రుడు..తన జీవిత ప్రస్థానాన ఎలాంటి అనారోగ్య సమస్యలు చవి చూడకుండా, మరో నవ వసంతం లోకి అడుగిడబోయే నేపథ్యంలో...తాము సైతం..అంబరాన్నంటే స్థాయిలో జరిగే తమ మిత్రుడి జన్మదిన వేడుకల్లో భాగస్వాములవ్వడమే. నగరంలోని స్థానిక వై.జంక్షన్ ఎల్కూరు బంగ్లాస్ సమీపంలోని శిల్పా నందనవనం అపార్ట్ మెంట్ ఈ శుభకార్యానికి వేదికైంది. ఆ అపార్ట్మెంట్లో నివసించే మాజీ ప్రధానోపాధ్యాయుడు ఎస్.ఖాజా పీర్ జన్మదిన వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. తాను జిల్లాపరిషత్ ఉపాధ్యాయుడిగా, ప్రధానోపాధ్యాయుడిగా విధులు నిర్వర్తించే సమయంలో తనతో పరిచయస్తులైన పలువురు వైద్యులు, ఇంజనీర్లు, రైతులు, ఉపాధ్యాయులు, జర్నలిస్టులను ఆయన తన జన్మదిన వేడుకలకు ఆహ్వానించారు. ఈ క్రమంలో హైదరాబాద్, కోవెలకుంట్ల, నంద్యాల, ఆళ్లగడ్డ, పత్తికొండ, కర్నూలు, తదితర ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున తన మిత్రులు ఈ కార్యక్రమానికి హాజరై, రిటైర్డ్ హెచ్.ఎం. ఎస్.ఖాజా పీర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి,అలనాటి తీపి గురుతులను గుర్తుకు తెచ్చుకుని, ఆనందోత్సాహాలతో గడిపారు. స్నేహ బంధం ఎంత మధురం, దోస్త్ మేరా దోస్త్..తూ హై మేరీ జాన్..వాస్తవం రా దోస్త్...నీవే నా ప్రాణం..అంటూ..స్నేహగీతాలను ఆలాపిస్తూ, ఆనందంగా,విందారగించి వెళ్లారు. తాను పదవీ విరమణ నొంది ఇన్నాళ్లయినా తనను ఇప్పటికీ గుర్తుంచుకుని, తన పుట్టిన రోజు వేడుకలకు విచ్చేసిన తన స్నేహితులకు ఆయన పేరు,పేరునా ధన్యవాదాలు తెలిపారు. విశేషమేంటంటే..రిటైర్డ్ హెచ్.ఎం.ఎస్.ఖాజా పీర్ జన్మదిన సందర్భంగానే స్నేహితుల దినోత్సవం సైతం రావడంతో..ఒకే దెబ్బకు రెండు పిట్టలన్న చందాన..రెండు అకేషన్లను తన మిత్రులు ముందస్తుగనే ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు.

# హక్కుల సాధనకు పోరాడిన యోధుడు షడ్రక్







మనగళం, కర్నూలు సిటీ : కార్మికులు,కర్షకుల హక్కుల సాధనకు పోరాడిన యోధుడు దివంగత కామ్రేడ్ షడ్రక్ అని సీపీఎం మాజీ కేంద్ర కమిటీ సభ్యులు, కర్నూలు మాజీ ఎమ్మెల్యే ఎంఎ గఫూర్ పేర్కొన్నారు. సీపీఎం నగర కా ర్యదర్శి టి రాముడు అధ్యక్షతన నిర్వహించిన షడ్రక్ ఐదవ వర్ధంతి సభలో గఫూర్ మాట్లాడారు. షడ్రక్ చివరి వరకు కార్మిక వర్గ ప్రయోజనం కోసం, సమసమాజం నిర్మాణం కోసం పరితపించారని, ఆయన ఆశయ సాధన కోసం మనమంతా కృషి చేసినప్పుడే నిజ మైన నివాళి అని కొనియాడారు. సీఐటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శు లు పి.యస్.రాధాక్రిష్ణ, ఎం.డి.అం జిబాబు, ఐద్వా జిల్లా కార్య దర్శి అలివేలు తదితరులు షడ్రక్ సేవలను గుర్తు చేశారు. పీఎన్ఎం కళాకా రులు రాజు, లోకేష్, బతకన్న, సరిత పాటలు పాడి జోహార్లు అర్పించారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు గురుశేఖర్, నగేష్, నగర కార్యదర్శి వర్గ స భ్యులు సాయిబాబా, సుధాకరప్ప, నరసింహులు,ప్రభాకర్,జిల్లా కా ర్యదర్శి అబ్దుల్లా, రాఘవేంద్ర, మ హిళా సంఘం నాయకురాళ్ళ సుజాత, కుమారి, లక్ష్మీదేవి, పర్వీన్, న్యూ సిటీ కమిటీ సభ్యులు రఫీ, ఏసు రాజు, హుస్సేన్ బాషా, శంకర్, భాస్కర్, రామకృష్ణ తదిత రులు పాల్గొన్నారు.

వ్యవసాయ మార్కెట్ యార్డులో: లారీ హమాలి యూనియన్ కార్యదర్శి ఎం బిసన్న అధ్యక్షతన వ్యవసాయ మార్కెట్ యార్డులో షడ్రక్ వర్ధంతి సభ నిర్వహించారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షులు పీఎస్. రాధాకృష్ణ, మార్కెట్ యార్డు యూనియన్ లగౌరవాధ్యక్షుడు టి .రాముడు. కేవీపీఎస్ నగర కార్యదర్శి ఎం .భాస్కర్ తదితరులు కామ్రేడ్ షడ్రక్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో కేవీపీఎస్ నగర ఉపాధ్యక్షుడు యస్.రోశయ్య. కమిటీ సభ్యులు రామక్రిష్ణ, మధు, కోదండరాముడు, యోహాన్ ,ఎల్లప్ప హమాలీ కార్మికులు పాల్గొన్నారు.

ముజఫర్ నగర్ గ్రంథాలయంలో: ముజఫర్ నగర్ గ్రంథాలయంలో సిపీఎం ముజఫర్ నగర్ కమిటీ ఆధ్వర్యంలో షడ్రక్ వర్ధంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి నాయకులు పూలమాలవేసి నివాళులు అర్పించారు. షడ్రక్ పోరాటాలను ఈ సందర్భంగా సీపీఎం కర్నూలు న్యూసిటీ కార్యదర్శివర్గ సభ్యులు కె సుధాకరప్ప, సీహెచ్ సాయి బాబా గుర్తు చేశారు.

# కరెంటు చార్జీలు తగ్గించాలని సంతకాల సేకరణ



మనగళం, కర్నూలు సిటీ : కర్నూల్ నగరంలోని 23వ వార్డు శ్రీరాంనగర్ లో సీపీఎం, కేవీపీఎస్ ఆధ్వర్యంలో స్మార్ట్ మీటర్ మాకొద్దు.. కరెంటు చార్జీలు తగ్గించాలని కోరుతూ ప్రజలతో సంతకాల సేకరణ నిర్వహించారు. కార్యక్రమానికి వార్డు నాయకులు ఎస్ అజ్మత్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా నగర కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ నరసింహులు వార్డు కార్యదర్శి కె.వి జనార్దన్ రావు మాట్లాడుతూ అదానీ స్మార్ట్ మీటర్ పెట్టుకుంటే విద్యుత్ భారం తప్పదని, ప్రతిఒక్కరూ వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. గత వైసీపీ ప్రభుత్వం తొమ్మిది సార్లు కరెంటు చార్జీలు పెంచి 32 వేల కోట్ల రూపాయలు భారం వేసిందన్నారు. మేము అధికారంలోకి వస్తే కరెంటు చార్జీలు పెంచంఅని చెప్పినా టీడీపీ కూటమి నాయకులు సైతం ప్రజలకు విద్యుత్ భారం మోపారని విమర్శించారు. కార్యక్రమంలో కేవీపీఎస్ నాయకులు పి నాగరాజు, సీపీఎం నాయకులు ఆర్ శేషం, రాజు, ఆర్ రవి కిషోర్, జి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలి



మనగళం, కర్నూలు సిటీ : అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ నగర కార్యదర్శి బాలదుర్గమ్మ, ఏఐటీయూసి జిల్లా కార్యదర్శి చౌడేశ్వరి, సీఐటీయూ నగర సెక్రటరీ మహమ్మద్ రఫీ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం కర్నూలు సీడీపీఓ కార్యాలయం ఎదుట అంగన్వాడీలు నిర్వహించిన ధర్నాలో వారు మాట్లాడారు. కూటిమి ప్రభుత్వ పెద్దలు అంగన్వాడీలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా అదనపు యాపులు పెట్టి ఇబ్బందులు పెడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అంగన్వాడీ టీచర్లకు భారంగా మారుతున్న యాప్ ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీ సెంటర్లు నిర్వహణకు ఇచ్చిన ఫోన్ పోషణ ట్రాక్టరు బాల సంజీవిని యాప్ అమలుకు సపోర్ట్ చేయడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఎఫ్ ఆర్ ఎస్ ఇన్ అవుట్ రద్దు చేయాలన్నారు. ఫై జి నెట్వర్క్ ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో విజయలక్ష్మి, వరలక్ష్మి, విజయ భారతి, పద్మ, సువర్ణ పార్వతి, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను పరిశీలించిన కుడా చైర్మన్ సోమిశెట్టి

మనగళం, కర్నూలు సిటీ : కర్నూలు జిల్లా కలెక్టరేట్ ఎదుట ఉన్న ఎన్.టి.ఆర్ సర్కిల్ అభివృద్ధి పనులను సోమవారం మాజీ కార్పొరేటర్ గున్నా మార్క్ తో కలిసి కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు పరిశీలించారు. ఎన్.టి.ఆర్ సర్కిల్ ను సుందకీరిస్తున్న నేపథ్యంలో వారు సందర్శించారు. దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు విగ్రహం ఇరువైపుల మెట్ల దారికి వేసిన రంగులను పరిశీలించారు. విగ్రహ ప్రాంతం మొత్తం శుభ్రం చేసి గడ్డి వేయడాన్ని సోమిశెట్టి పరిశీలించారు.



# జార?ండ్ మాజీ ముఖ్యమంత్రి మృతికి సంతాపం తెలిపిన ఎంపీ బస్తిపాటి నాగరాజు



మన గళం,కర్నూలు రూరల్ : జార?ండ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, జార?ండ్ ముక్తి మోర్చా పార్టీ వ్యవస్థాపకుడు శిబు సోరెన్ మృతికి కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు సంతాపం తెలిపారు..పార్లమెంట్ వర్షాకాల సమావేశాలలో పాల్గొంటున్న అయన ఒక ప్రకటన ద్వారా సంతాపం తెలియజేశారు..గిరిజనుల సమస్యల పరిష్కారం కోసం శిబు సోరన్ ఎన్నో పోరాటాలు చేశారన్నారు...మూడు సార్లు జార?ండ్ ముఖ్యమంత్రిగా, 7 సార్లు ఎంపీగా కేంద్ర మంత్రిగా పదవులు చేపట్టిన అయన గిరిజన వర్గాలకు, అణగారిన వర్గాలకు, పేద ప్రజలకు సాధికారత కలిపించడం కోసం తీవ్రంగా శ్రమించారని కొనియాడారు.. సోరన్ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్తిస్తూ, ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని ఎంపీ తెలిపారు.

# ఆయిల్‌పామ్ సాగు లక్ష్యాలను పూర్తి చేయాలి



**- జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

మనగళం, కర్నూలు: జిల్లాకు నిర్దేశించిన ఆయిల్‌పామ్ సాగు లక్ష్యాలను పూర్తి చేయాలని కర్నూలు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ఉద్యాన శాఖ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో ఆయిల్ పామ్ సాగు కి సంబంధించిన పోస్టర్ ను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2025-26 సంవత్సరానికి కర్నూలు జిల్లాకు 550 హెక్టార్లలో ఆయిల్ పామ్ సాగు లక్ష్యం గా నిర్దేశించబడినదన్నారు. రైతులు ఆయిల్‌పామ్ పంట సాగు చేసి లాభాలలోకి వెళ్ళాలనేది రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యమన్నారు. ప్రతికూల వాతావరణంలోనూ ఆదుకునే ఆయిల్‌పామ్ పంటపై రైతులను చైతన్య పరచాలని అధికారులకు సూచించారు. నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్ (ఎన్.ఎమ్.ఈ.ఒ) ఆయిల్ పామ్ పథకం కింద జిల్లాలో కర్నూలు, క్రిష్ణగిరి, సి.బెళగల్, కౌతాళం, ఆదోని, హొలగుంద, మంత్రాలయం, పెద్దకడుబురు, కోసిగి, నందవరం, ఎమ్మిగనూరు, హాలమర్పి, గోనెగండ్ల మండలాలను ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఈ 13 మండలాల్లోని నీటి వసతి కలిగిన రైతులు ఈ పథకానికి అర్హులు అని కలెక్టర్ తెలిపారు. ఈ పథకం ద్వారా రైతులకు వంద శాతం రాయితీతో మొక్కలను అందిచడం జరుగుతుందన్నారు. అదే విధంగా 4 సంవత్సరముల నిర్వహణ కొరకు ప్రతి సంవత్సరం రూ.5250, అంతర పంట ప్రోత్సాహకానికి ప్రతి సంవత్సరం రూ.5250 చొప్పున నాలుగు సంవత్సరముల వరకు రైతులకు ప్రభుత్వం ద్వారా అందించబడుతుందన్నారు. రైతులు పండించిన పంటను కంపెనీల ద్వారా కొనుగోలు చేయడం జరుగుతుందని కలెక్టర్ వివరించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, డీఆర్ఓ వెంకట నారాయణమ్మ, జిల్లా ఉద్యాన శాఖ అధికారి రామాంజనేయులు, ఏపీఎంఐపీ పథక సంచాలకులు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# వార్డుల్లో పర్యటింన నోడల్ అధికారులు




మనగళం, కర్నూలు కార్పొరేషన్ : కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ నియమించిన పదిహేను మంది నోడల్ అధికారులు సోమవారం ఆయా వార్డుల్లో పర్యటించారు. సీ అండ్ డీ వేస్ట్, పారిశుధ్యం తదితర అంశాలపై నోడల్ అధికారులు ప్రజలతో మాట్లాడారు. అదేవిధంగా పన్ను వసూళ్లు, ఆస్తి పన్ను క్రమబద్దీకరణ తదితర కార్యక్రమాలపై సమీక్షించారు.



# ట్రాన్స్‌జెండర్స్ స్వశక్తితో రాణించాలి

మనగళం, కర్నూలు కలెక్టరేట్ : ట్రాన్స్ జెండర్లు స్వశక్తితో రాణించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో విభిన్న ప్రతిభావంతుల శాఖ ఆధ్వర్యంలో ఇద్దరు ట్రాన్స్‌జెండర్లకు గుర్తింపు కార్డు లను జిల్లా కలెక్టర్ అందచేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ట్రాన్స్‌జెండర్ లకు గుర్తింపు కార్డుల ద్వారా ప్రభుత్వం నుండి స్కాలర్‌షిప్‌లు, నైపుణ్య అభివృద్ధి, సంక్షేమం తదితరాలకు ఉపయోగ పడుతుందన్నారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, డీఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమం శాఖ అధికారిని రాయిస్ ఫాతిమా తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలపై చర్చించిన అసోసియేషన్ నాయకులు

మనగళం, కర్నూలు సిటీ : సేఫ్టీ డ్రైవర్ అసోసియేషన్ హెడ్ ఆఫీస్ కార్యాలయంలో నాయకులు సమావేశమయ్యారు. సేఫ్టీ డ్రైవర్స్ అసోసియేషన్ ఫౌండర్, సౌత్ ఇండియా ప్రెసిడెంట్ ఎస్ అన్వర్ బాషా, రాయలసీమ జోన్ ఇంచార్జ్ రామకృష్ణ, తెలంగాణ రాష్ట్రం, వనపర్తి డిస్ట్రిక్ట్ ప్రెసిడెంట్ రాఘవేంద్ర, వనపర్తి టౌన్ ప్రెసిడెంట్ ఎం మోహన్, తదితర నాయకులు సమస్యలపై చర్చించారు. తెలంగాణ రాష్ట్రం, వనపర్తి జిల్లా, రాయలసీమ లోని కర్నూలు జిల్లాలో డ్రైవర్ల బహిరంగ సభ నిర్వహించాలని నిర్ణయించారు. సభలకు డ్రైవర్లు తరలివచ్చి విజయంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జహీర్ అహ్మద్, కృష్ణ, మౌలాలి, రామకృష్ణ, మాధవరెడ్డి, కరుణాకర్, నూరుల్లా, వెంకటేష్, సునీల్, శ్రీకాంత్, రాముదాస్, విజయబాబు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.





## ఆగస్టు15 నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం

**– మహిళల సర్వతోముఖాభివృద్ధికి అన్ని చర్యలు తీసుకుంటున్నాం– పరిశ్రమలు వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి. జి. భరత్**



మనగళం, కర్నూలు సిటీ : మహిళల సర్వతోముఖా భివృద్ధికి కూటమి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని పరిశ్రమలు వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి. జి. భరత్ తెలిపారు. ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించబడుతుందని తెలియజేశారు. కర్నూలు కేవీఆర్ కళాశాల ప్రాంగణం లో మహిళల కు ఏప్రిల్ 15న ప్రారంభించబడిన కుట్టు మిషన్ల శిక్షణ మరికొద్ది రోజులలో 100 రోజులు పూర్తి చేసుకోనున్న సందర్భంగా మహిళలు మంత్రిని ఆహ్వానించారు. ఈ సందర్భంగా మహిళలను ఉద్దేశించి మంత్రి టీజీ భరత్ మాట్లాడారు. సీఎం నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం మహిళా అభివృద్ధికి అన్ని చర్యలు తీసుకుంటుందని తెలియజేశారు. ఇందులో భాగంగానే తల్లికి వందనం పేరుతో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి చదువుల నిమిత్తం ఆర్థిక సహాయం చేయడం జరుగిందని గుర్తు చేశారు. టైలరింగ్ తో ఆర్థికంగా అభివృద్ధి చెందొచ్చని, నాకు తెలిసిన ఓ కుటుంబం కర్నూలు లో కుట్టు మిషన్ల ద్వారా నెలకు 5 లక్షల రూపాయలు సంపాదించారని గుర్తు చేశారు. కుట్టు మిషన్ల శిక్షణ పొందిన మీరు కూడా అంకితభావంతో కష్టపడితే మీ భర్త, మీ పిల్లలకంటే ఎక్కువ సంపాదించే అవకాశం ఉందని పేర్కొన్నారు. అలాగే మీకు బొమ్మలు తయారు చేసే నైపుణ్యాన్ని కూడా అందించే చర్యలు చేపడుతామని తెలిపారు.మీకు ఇచ్చే శిక్షణతో మీకు ఇతర కంపెనీలతో అనుసంధానం చేయించి మీ నైపుణ్యానికి తగ్గ ఫలితం వచ్చేలాగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. మహిళలకు ఇంత మంచి సౌకర్యం, శిక్షణ కల్పించిన నా సొంత టీంతోపాటు బీసీ కార్పొరేషన్ కు ధన్యవాదాలు తెలుపుకుంటు న్నానని మంత్రి తెలియజేశారు. బీసీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జాకీర్ హుస్సేన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బేసిక్ టైలరింగ్ శిక్షణ పథకం కు బిసి, ఈబీసీ మహిళలను ఎంచుకోవడం జరిగిందన్నారు. కర్నూలు జిల్లాలో 3440 మంది మహిళల కి శిక్షణ ఇస్తున్నామని, శిక్షణ కు 75% రోజులు హాజరైన మహిళలకు టైలర్ మోడల్ కుట్టు మిషన్ ఉచితంగా ఇవ్వబడుతుందన్నారు. అత్యంత ప్రతిభ కనబరిచిన వారికి ఫ్యాషన్ డిజైనింగ్ శిక్షణ కోర్సులో ప్రవేశం కల్పించేందుకుచర్యలు తీసుకుంటామని తెలియజేశారు. వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ సంజీవలక్ష్మి మాట్లాడుతూ సీఎం నారా చంద్రబాబు నాయుడు మహిళలకు అన్ని విధాల మంచి జరిగే చర్యలు తీసుకుంటున్నారన్నారు. భవిష్యత్తులో స్కూలు పిల్లల యూనిఫారంలు కుట్టే ఆర్డర్లు శిక్షణ పొందిన మహిళలకు వచ్చే విధంగా కృషి చేస్తామని తెలియజేశారు. కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ అసిస్టెంట్ కమిషనర్ సతీష్ రెడ్డి, కోఆర్డినేటర్ ప్రభావతి ఇన్స్ట్రక్టర్ రజని ఈ కార్యక్రమం గురించి ప్రసంగించారు. అనంతరం మహిళలు మంత్రిని సన్మానించారు. అదేవిధగా మంత్రి జన్మదినాన్ని పురస్కరించుకుని కేక్ కట్ చేయించారు. సమావేశంలో కార్పొరేటర్ పరమేష్, ప్రభావతి, రజని తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వద్దు

**– జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**



మనగళం, కలెక్టరేట్ : ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యం వహించకూడదని, ఎప్పటికప్పుడు పరిష్కార చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ఆదేశించారు.

సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ – పీజీఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి కలెక్టర్ వినతులను స్వీకరించారు. అనంతరం కలెక్టర్ ఫిర్యాదుల పరిష్కారంపై అధికారులతో సమీక్షించారు. ఈ రోజు ఎక్కువగా పిజిఆర్ఎస్ లో అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం, గురుకుల పాఠశాలల సీట్లు అర్జీలు వచ్చాయన్నారు. ఈ అర్జీలకు సంబంధించిన శాఖల అధికారులు ప్రతి కేసు పై ప్రత్యేక దృష్టి సారించి, ఎంపిడిఓ, సచివాలయ సిబ్బందితో మాట్లాడి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. రెవెన్యూ కు సంబంధించిన దరఖాస్తులను తహసీల్దార్ లు ఏ విధంగా పరిష్కరిస్తున్నారని పరిశీలించాలని ఆదోని సబ్ కలెక్టర్, కర్నూలు ఆర్డీఓ, పత్తికొండ ఆర్డీఓ లను, గ్రీవెన్స్ స్పెషల్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. సిఎంఓ గ్రీవెన్స్ లకు సంబంధించి ఆదోని సబ్ కలెక్టర్ వద్ద 10, కర్నూలు ఆర్డీఓ వద్ద 6, పత్తికొండ ఆర్డీఓ వద్ద 7, కలెక్టరేట్ ఏవో వద్ద 2, సర్వే ఏడి, డిఆర్డిఏ పిడి, హౌసింగ్ పిడి, ఇరిగేషన్ ఎస్ఈ, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ, వక్ఫ్ బోర్డు ల వద్ద ఒక్కొక్క దరఖాస్తు చొప్పున పెండింగ్ లో ఉన్నాయని, వాటిని బియాండ్ ఎస్ఎల్ఏ వెళ్లకుండా పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

## తల్లిపాలకు ప్రాధాన్యత ఇవ్వండి




మనగళం, కర్నూలు సిటీ : తల్లిపాలకు ప్రాధాన్యత ఇవ్వాలని, తల్లిపాల ప్రయోజనంపై ఆరోగ్య సిబ్బంది ప్రజలను చైతన్య పరచాలని కర్నూలు మెడికల్ కాలేజీ వైస్ ప్రిన్సిపాల్, కమ్యూనిటీ మెడిషన్ డిపార్ట్మెంట్ ప్రొఫెసర్ డా. సింధియా శుభప్రద పిలుపునిచ్చారు. సోమవారం కర్నూలు మండలంలోని ఉల్చాల గ్రామంలో ఆరోగ్య సిబ్బంది, మెడికల్ కాలేజీ కమ్యూనిటీ మెడిసిన్ డిపార్ట్మెంట్, ఎల్.వి. టి. జి కాలేజ్ ఆఫ్ నర్సింగ్ లు సంయుక్తంగా తల్లిపాల వారోత్సవాల సందర్భంగా అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ తల్లిపాలు ఇవ్వడం ద్వారా బిడ్డ ఆరోగ్యంతో పాటు తల్లికి కూడా క్యాన్సర్ లాంటి ప్రమాదకర వ్యాధుల నుంచి రక్షణ దొరుకుతుందన్నారు. తాండ్రపాడు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మంజుషా మాట్లాడుతూ ఆరోగ్య సిబ్బంది అందరూ తమ తమ ప్రాంతాల్లో తల్లిపాలు వారోత్సవాల్ని ఘనంగా నిర్వహించాలన్నారు. ఐసీడీఎస్ సూపర్ వైజర్ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల ద్వారా పాలిచ్చేతల్లు లకు ప్రభుత్వం పంపిణీ చేస్తున్న బలమైన ఆహార పదార్థాలను ప్రతి తల్లికి అందజేయాలన్నారు. ఎల్. వి. టి.జి కాలేజ్ ఆఫ్ నర్సింగ్ ఫ్యాకల్టీ ప్రియదర్శిని మాట్లాడుతూ తమ నర్సింగ్ విద్యార్థులు గర్భవతులకు పాలిచ్చే తల్లులకు అర్థమయ్యేలా ఆర్టికల్స్ ప్రదర్శిస్తూ వివరిస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ వెంకటేశ్వరమ్మ, సర్పంచ్ సాగర్, ఎంపీటీసీ రాములమ్మ, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ అరుణ, అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ ప్రవీణ,లెక్చరర్ సురేష్, ఎంపీ.హెచ్. ఇ.ఓ మక్బూల్, సూపర్వైజర్ సాయి, అంగన్వాడీ సిబ్బంది ఏఎన్ఎమ్ లు ఎమ్ ఎల్.హెచ్.పి.తదితరులు పాల్గొన్నారు.

## బంగారు కుటుంబాల దత్తత ప్రక్రియను పూర్తి చేయాలి

**– జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

మనగళం, కర్నూలు కలెక్టరేట్ : బంగారు కుటుంబాల దత్తత ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ఎంపిడిఓ లను ఆదేశించారు. సోమవారం సాయంత్రం పి4 అంశం పై కలెక్టర్ మండల స్పెషల్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడిఓ లతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డివిజన్ ల వారీగా సాధించిన పురోగతి గురించి కలెక్టర్ ఆదోని సబ్ కలెక్టర్, పత్తికొండ ఆర్డీఓ లతో సమీక్షించారు. లక్ష్యం మేరకు దత్తత ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. ఎన్ని బంగారు కుటుంబాల దత్తత ప్రక్రియ పూర్తి చేశారు?? ఇంకా ఎన్ని పెండింగ్ లో ఉన్నాయి?? అని కలెక్టర్ ఎంపిడిఓ లను అడిగి తెలుసుకున్నారు. ఏమైనా టెక్నికల్ సమస్యలు ఉంటే సిపిఓ తో మాట్లాడి పరిష్కరించుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..

అదేవిధంగా నీడ్ అసెస్మెంట్ సర్వే అంశం పై మండలాల వారీగా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఎమ్మిగనూరు, ఓర్వకల్లు, హాలహర్వి మండలాలు తప్ప మిగిలిన మండలాలు అన్నీ వెనుకబడ్డాయని కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆదోని సబ్ కలెక్టర్, పత్తికొండ ఆర్డీఓ లు ఎంపిడిఓ లతో సమీక్ష నిర్వహించి రెండు రోజుల్లోపు పూర్తి చేయించాలని కలెక్టర్ ఆదేశించారు. టెలి కాన్ఫరెన్స్ లో ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, పత్తికొండ ఆర్డీఓ భరత్ నాయక్, జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, సిపిఓ హిమ ప్రభాకర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు

మనగళం, కర్నూలు క్రైం: జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు పోలీసులు సమస్యాత్మక గ్రామాల్లో పల్లె నిద్ర కార్యక్రమాలు ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రతి రోజు 6 గ్రామాలలో రాత్రి బస ( పల్లె నిద్ర) కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. గ్రామస్తులతో మాట్లాడి ప్రస్తుత పరిస్థితులపై ఆరా తీస్తున్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తుల పట్ల కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరిస్తున్నారు. ఎవరైనా గొడవలకు పాల్పడినా, అసాంఘిక కార్యకలాపాల జోలికెళ్లినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తున్నారు. అదేవిధంగా రోడ్డు నిబంధనలపై అవగాహన కల్పిస్తున్నారు.



## ఇళ్లకు పట్టాలు ఇవ్వాలని ధర్నా

మనగళం, కర్నూలు కలెక్టరేట్ : కర్నూల్ నగరంలో అమీర్ హైదర్ ఖాన్ నగర్, జోహారాపురం, బుధవార్ పేట ప్రాంతాలలో నిరుపేదలు వేసుకున్న గుడిసెలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని కలెక్టర్ కార్యాలయం ఎదుట సీపీఎం కార్యదర్శి వర్గ సభ్యులు కే రామకృష్ణ అధ్యక్షతన ధర్నా నిర్వహించారు. సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు పి.నిర్మల, నగర కార్యదర్శి ఎం రాజశేఖర్ మాట్లాడుతూ ఈ కాలనీలలో 20 సంవత్సరాల నుండి పేదలు గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్నారని, వారికి ఇప్పటివరకు పట్టాలు ఇవ్వడం లేదని వాపోయారు. ఈ మధ్యకాలంలోనే కూటమి ప్రభుత్వం జీవో నెంబర్ 30 ను విడుదల చేసిందని, ఆ జీఓ ప్రకారం కర్నూల్ నగరంలో ప్రభుత్వ పోరంబోకు భూములలో నివాసం ఏర్పరచుకున్న ప్రతి ఒక్కరికి పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సీపీఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు విజయ్, షరీఫ్, అబ్దుల్ దేశాయ్ మాట్లాడుతూ కర్నూల్ నగరంలో ప్రభుత్వ స్థలాలను, ఓక్ఫ్ బోర్డ్ ఆస్తులను, రాజకీయ పలుకుబడి ఉన్న పెద్దలు ఆక్రమిస్తుంటే చూసి చూడనట్లు వ్యవహరించే అధికారులు పేదలు వేసుకున్న గుడిసెలకు పట్టాలు ఎందుకు ఇవ్వట్లేదో అర్థం కావడం లేదని ప్రశ్నించారు. కార్యక్రమంలో నగర కమిటీ సభ్యులు మహమూద్, మహబూబ్ బాషా, పద్మావతి, అమీనా, వేణమ్మ, రాధ ,లక్ష్మీదేవి, షానాజ్, ఇస్మాయిల్, సుధాకర్ మద్దిలేటి సామేలు నాగరాజు రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.




## కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జీల నియామకం

మనగళం, కర్నూలు సిటీ : కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ 5, 11వ వార్డులకు కర్నూల్ నగర కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ జిలాని బాషా ఇన్చార్జీలను నియమించారు. ఐదవ వార్డుకు షబానా బేగం 11వ వార్డుకు ఎం సుంకన్నను నియమించారు. వీరికి రాష్ట్ర కాంగ్రెస్ మాజీ ప్రధాన కార్యదర్శి దామోదరం రాధాకృష్ణ,రాష్ట్ర ఐఎన్ టియూసి ఫెడరేషన్ అధ్యక్షుడు ఖాద్రి బాషా, కోడుమూరు కోఆర్డినేటర్ అనంత రత్నం మాదిగ, ఐఎన్ టీయూసి జిల్లా అధ్యక్షులు బి బతుకన్న, డీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజుద్దీన్, ఐఎన్ టీయూసి సిటీ అధ్యక్షులు ఆర్ ప్రతాఫ్, జాన్ సదానందంతో కలిసి షేక్ జిలాని బాషా నియామక పత్రాలు అందజేశారు.




## నిషేధిత భూమి సమస్యను పరిష్కారం చేసిన జిల్లా కలెక్టర్

**– కృతజ్ఞతలు తెలిపిన చిన్న గోనే హాల్ రైతు విశ్వనాథరెడ్డి**

మనగళం, కర్నూలు కలెక్టరేట్ : దశాబ్ద కాలంగా పెండింగ్ లో ఉన్న నిషేధిత భూమి సమస్యను జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా పరిష్కరించారు. దీంతో బాధిత రైతు జిల్లా కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. ఆదోని మండలం చిన్న గోనేహాల్ కు చెందిన ఎల్. విశ్వనాథరెడ్డి కి సంతేకోడ్లూరు గ్రామ పరిధిలోని 435–%ూ% సర్వే నంబర్ లో 1.66 ఎకరాల భూమి ఉంది. ఇతడు తన అవసరాల కోసం 2015 లో తన భూమిని వేరే వారికి విక్రయించారు. భూమిని కొన్నవారు 2018 లో లోన్ కోసం బ్యాంక్ కు వెళ్లగా, ఈ భూమి నిషేధిత జాబితాలో ఉందని తెలిపారు. దీంతో భూమి కొన్న వారు విశ్వనాథ్ రెడ్డితో గొడవకు దిగారు. భూమి కొన్న వారికి విశ్వనాథ రెడ్డి డబ్బులు తిరిగి చెల్లించాడు. 435–%ూ% సర్వే నంబర్ లో విశ్వనాథరెడ్డి భూమి 1.66 ఎకరాలతో పాటు 0.81 ఎకరాల వాగు పోరంబోకు భూమి కలిసి ఉంది. దీంతో మొత్తం 2.47 ఎకరాలను 2016 సంవత్సరంలో 22 ఏ కింద నోటిఫై చేశారు. 2018 నుండి విశ్వనాథ రెడ్డి తన భూమిని నిషేధిత భూముల జాబితా నుండి తొలగించాలని అధికారుల చుట్టూ తిరుగుతున్నాడు. చివరకు పిజిఆర్ఎస్ లో ఈ సమస్య జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా గారి దృష్టికి వచ్చింది. కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ చూపించి, విశ్వనాథ రెడ్డి భూమిని నిషేధిత భూముల జాబితా నుంచి తొలగించి, డీ నోటిఫై చేశారు. సోమవారం విశ్వనాథ రెడ్డి జిల్లా కలెక్టర్ గారిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

# సంపాదకీయం

తెలుగును తెలుగులో రాయలేమా?

మాతృ భాష.. అమ్మ భాష.. మదర్ టంగ్.. ఎలా చెప్పినా, ఏ భాషలో చెప్పినా సొంత భాష ప్రాధాన్యం ఉండి తీరుతుంది. తెలంగాణ తల్లి/ తెలుగు తల్లి అనగానే భావోద్విగ్నంగా ముడిపడతాం. పడాలి కూడా. భాసించేది భాష. అంటే వెలిగేది, వెలుగును పంచేది. అంటే నిజమైనవెలుగు గురించి చెప్పాలన్నా కాంతిమంతంగా వెలిగే భాష లేకపోతే సాధ్యం కాదన్నమాట.

అందుకే మండే సూర్యుడి వెలుగును సంకేతిస్తూ భాస్కరుడు అంటున్నాం. మాట కూడా అంతటి సూర్యుడికి తక్కువేమీ కాదని భాష అంటున్నాం. మాట్లాడే భాష, రాసే భాష, మాండలిక భాష, ప్రామాణిక భాష, భాషా భేదాలు, భాషా భాగాలు, భాషా శాస్త్రం, భాషోత్పత్తి శాస్త్రం, మెదడు-భాష, భాష- ఆలోచనలు, భాష- సృజనాత్మకత, భాష- అభివృద్ధి%ా% ఇవన్నీ చాలా లోతైన అంశాలు. ఏ కొద్ది మందికో తప్ప ఎవరికీ పట్టవు. భారతదేశంలో మాతృభాష పరిరక్షణలో తమిళుల స్ఫూర్తి, పట్టుదల ఇంకెవరికీ అబ్బలేదు. అది వారి రక్తంలో అణువణువునా ఉన్నది. మన రక్త పరీక్షలో లేదని తేలింది. ఇంకొన్నేళ్లకు తెలుగుభాష అంతరించిపోతుందని కొందరు అనవసరంగా భయపెడతారు. ఇంత ప్రామాణికమైన లిపి, వాడుక ఉన్న తెలుగు భాష అంతరించిపోదు. ప్రఖ్యాత భాషా శాస్త్రవేత్త భద్రిరాజు కృష్ణమూర్తి లాంటివారు 50 ఏండ్ల కిందటే అంచనా వేసినట్టు కనీసం చివర క్రియాపదం ఒంటికాలి మీద అయినా తెలుగు బతికి ఉంటుంది. 'ట్రైన్ లేట్‌గా వచ్చింది. బ్యాంక్ బ్యాలెన్స్ అయిపోయింది. డోర్ ఓపెన్ కాలేదు. కార్ స్పీడ్‌గా వెళ్లింది' ఇలా మనం రోజువారీ వ్యవహారంలో అద్భుతమైన తెలుగు మాట్లాడుతున్నామనుకుంటున్న తెలుగులో ముప్పాతిక భాగం తెలుగు కాదు.

'ట్రైన్ ఈజ్ లేట్. దేర్ ఈజ్ నో బ్యాలెన్స్. డోర్ ఈజ్ నాట్ ఓపెనింగ్' అని మాట్లాడితే బాధపడాలి కానీ-చివర క్రియా పదంలో అయినా తెలుగుభాష వాడుతున్నందుకు అసలు మనల్ని మనమే అభినందించుకోవాలి. ముప్పాతిక భాగం భాష చచ్చి, పాతిక భాగమే బతుకుతున్నదని బాధపడటం దండుగ. ఆ మాత్రం అయినా బతికిస్తున్నాం కదా అనుకుంటే పండుగ.

తెలుగు భాషలో ఒత్తులు నేటితరానికి పెద్ద సమస్య. భాషా పండితులు, మేధావులు, శ్రేయోభిలాషులందరూ ఆలోచించి అసలు ఒత్తులే లేని తెలుగు భాషను ఆవిష్కరించడానికి ప్రయత్నించాలి. ఒత్తులు పలకలేని యాంకర్లను సానుభూతితో అర్థం చేసుకోవాలే గానీ, వారిని సంస్కరించడానికి ప్రయత్నించకూడదు. ఒత్తులు రాయలేనివారికి ప్రోత్సాహకాలు ఇవ్వాలి. పూర్తిగా ఇంగ్లిషులో రాయడంతో పోలిస్తే ఒత్తుల్లేకుండా అయినా తెలుగులో రాస్తున్నవారు దేవుళ్లతో సమానం. ఒత్తలేని జాతిని పొత్తిళ్లలో పెట్టుకొని కాపాడుకోవాలి.

'భావం ప్రధానం కానీ, భాష ప్రధానం కాదు' అన్న ఆధునికుల సిద్ధాంతాన్ని భాషా శాస్త్రవేత్తలు నిండు మనసుతో, నిర్మాణాత్మక దృష్టితో, వాస్తవ స్థితిగతుల నేపథ్యంలో అంగీకరించాలి. తెలుగు భాష అంతరించకపోవచ్చు కానీ, తెలుగు లిపి మాత్రం కచ్చితంగా అంతరించిపోయే ప్రమాదం ఉన్నది. దానికి మనమే కారణం. కానీ, మనం ఒప్పుకోం. సినిమా పాటలు విడుదల చేసినా.. భాష తెలుగే అయినా ఇంగ్లిషు లిపిలోనే ఉంటాయి. నెమ్మదిగా తెలు గు భాషను ఇంగ్లిషు లిపిలో రాయడం ఆచారం, పద్ధతి, ఫ్యాషన్‌గా అలవాటు చేశారు. మొన్నటిదాకా ఈ 'లిపి హత్యా' నేరాలు సినిమావారే చేసేవారు. ఇప్పుడు వారికి వాణిజ్య ప్రకటన లూ తోడయ్యాయి. 'మా తాజా కూరలే కొనండి' అన్న పిలుపును.. అని ఇం గ్లిష్ లిపిలోనే అఘోరించాలి. పొరపాటున తెలుగు లిపి లో రాస్తే పాత రాతియుగపు గుహల్లో చెకుముకి రాళ్ల ను రాజేసి వంట చేసుకునే ఆదిమ మానవులు అనుకుంటారన్న పరమ నాగరిక ఆలోచన అయినా ఉండి ఉం డాలి! లేదా వెంటనే పోలీసులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకొని జైల్లో పెడుతారన్న భయమైనా ఉండి ఉండాలి.

మాయాబజార్లో పింగళి మాట 'పెళ్లి చేయమంటే కష్టం కానీబీ చెడగొట్టమంటే చిటికెలో పని' అన్నట్టు భాషను ఉద్ధరించాలంటే కష్టం కానీ, నాశనం చేయాలంటే చిటికెలో పని. రండి బాబు రండి! రండి తల్లీ రండి! తలా ఓ చెయ్ వేసి తెలుగు లిపిని నామరూపాల్లేకుండా చేద్దాం. తిలా పాపం తలా కడివెడు పంచుకుందాం.వారం, పది రోజుల వ్యవధిలో కొన్ని కోట్లమందిని ప్రభావితం చేయగల సినిమా అతి పెద్ద మాధ్యమం. మాస్ మీడియా. అలాంటి సినిమాల్లో ఏటికి ఎదురీదుతూ పట్టుమని నలుగురైనా తెలుగు భాషను, వ్యక్తీకరణను, సంస్కృతిని, మొత్తంగా తెలుగుతనాన్ని పట్టుకొని వేలాడుతున్నందుకు వారికి ప్రత్యేకంగా నమస్కరించాలి. ఏనాడో భాషా శాస్త్రవేత్తలు లెక్కకట్టినట్టుగా%ా% తెలుగు సినిమాల్లో ముప్పాతిక శాతం ఇంగ్లిషును విధిగా వాడాలి. అర్థం లేని ఆరు పాటల్లో అర్థమున్న రెండుపాటలైనా పూర్తిగా ఇంగ్లిషు భాషలోనే పెట్టాలి. దీనికి హాలీవుడ్‌కు వెళ్లాల్సిన పనే లేదు. మన వాళ్లెవరైనా, అందమైన తెలుగు రాయమంటే వణికిపోతారు కానీ, ఇంగ్లిషులో రాయమన్నా, పాడమన్నా అది మనకు వెన్నతో పెట్టిన మిథ్య. ఎలాగూ డిజిటల్ మీడియా అవసరాలు బాగా పెరిగాయి కాబట్టి పాటలకే కాకుండా మాటలకూ ఇంగ్లిష్ లిపిలో అక్షరాలు సినిమా మొత్తం వేయాలి. అసలు తెలుగు సినిమా మొత్తానికి ఇంగ్లిషు లిపిలో అక్షరాల్లేకపోతే సెన్సార్ వారు అనుమతించకూడదు. తెలుగు భాషను ఇంగ్లిషు లిపిలోకి దించుతున్న పుణ్య పురుషులకు ఉత్తమ లిప్యంతరీకరణ అవార్డులను ఇబ్బడి ముబ్బడిగా ఇవ్వాలి! మన పొరుగున కర్ణాటక సముద్రతీరం మంగళూరు-ఉడిపి ప్రాంతాల్లో తుళు మాట్లాడతారు. తుళు ప్రత్యేక భాషే అయినా, కోటి మందికి పైగా తరతరాలుగా మాట్లాడుతున్నా ఇప్పుడు లిపి లేదు. కన్నడ లిపిలోనే తుళు భాషను రాయాలి. నిజానికి ఆరు వందల ఏండ్ల కిందటి దాకా తుళుకు ప్రత్యేక లిపి ఉండేది. అనేక కారణాల వల్ల ఆ లిపి అంతరించిపోయింది. కృష్ణదేవరాయల మాతృభాష తుళు. తుళు తన సొంత లిపిని మరిచిపోయి, కన్నడ లిపిలోకి కుచించుకుపోయినట్టుమన తెలుగు లిపి కూడా ఇంగ్లిషులోకి కుచించుకుపోయి సొంత లిపిని పూర్తిగా మరిచిపోయే రోజులు ఎంతో దూరంలో లేవు. ఒక లిపి ఏర్పడటానికి వేల ఏండ్ల సమయం పడుతుంది. మొనదేలిన రాయి ప్రవాహంలో ఒరుసుకుని, ఒరుసుకుని నున్నగా, గుండ్రంగా తయారైనట్టు తెలుగు లిపి కూడా గుండ్రంగా, అందంగా ఏర్పడింది. నవ్వుతున్నట్టు 'అ' అక్షరం ఎంత అందంగా ఉంటుంది? పురివిప్పిన నెమలిలా 'ఖ' ఉంటుంది. కీర్తికి పెట్టిన కిరీటంలా 'గ' ఉంటుంది. బుగ్గన సొట్టలా 'ఠ' ఉంటుంది. రాయంచలా 'హ' ఉంటుంది. తెలుగు వర్ణమాల అచ్చులు, హల్లుల అందం, అవి ఏర్పడిన పద్ధతి మనకు పట్టని పెద్ద గ్రంథం. భాషకు శాశ్వతత్వం ఇచ్చేది, తరతరాలకు భాషను అందజేసేది లిపి. మాట్లాడే మొత్తం భాషకు ఒక్కోసారి లిపి చాలకపోవచ్చు. తెలుగులో దాదాపుగా మాట్లాడే భాషకు తగిన, బాగా దగ్గరైన వర్ణమాల ఉంది. అంత నిర్దుష్టమైన, నిర్దిష్టమైన లిపి తెలుగుకు ఉన్నది. ముత్యాల్లాంటి, రత్నాల్లాంటి తెలుగు అక్షరాలు మనకెందుకో వికారంగా కనిపిస్తాయి. అసహ్యించుకోవాల్సినవిగా అనిపిస్తున్నాయి. వాడకూడనివిగా అనిపిస్తాయి. తెలుగు భాష అవసరాలకే అయినా తెలుగు లిపిలో రాయడం తక్కువతనంగా అనిపిస్తుంది. తెలుగుకు తెలుగు లిపే అంటరానిదిగా అవుతున్నది. తెలుగును ఇప్పుడు ఇంగ్లిషులో రాయడం ఫ్యాషన్, మర్యాద, ట్రెండ్ అన్నింటికీ మించి తెలుగు భాషను తెలుగు లిపిలో నే రాసే మైనారిటీ జాతి మీద భవిష్యత్తు లో దాడులు జరుగకుండా గట్టి భద్రత కల్పించాలి!

## జగనన్న కాలనీ పేరుతో ప్రభుత్వభూములు దోచుకున్న అక్రమార్కుల పై చర్యలు తీసుకోవాలి:

మన గళం, డోన్ : గత వైసీపీ ప్రభుత్వం లో డోన్ మండలం దొరపల్లె గుట్ట, ఉడుములపాడు గ్రామాల సమీపంలో ఉన్న భూములలో పేదలకు జగనన్న కాలనీ పేరిట ఇల్లు కట్టడం కోసం భూములు పరిశీలన చేసి ప్రభుత్వం తరుపున భూములు ఇచ్చిన రైతుల కు నష్ట పరిహారం ఇచ్చారు, ఇది ముందే తెలిసిన అప్పటి వైసీపీ నాయకులు రెవిన్యూ అధికారులతో ముందే కుమ్మక్కు అయి అప్పటికి అప్పుడు దొంగ పట్టాలు సృష్టించుకొని ప్రభుత్వ భూములు వారి పై రికార్డులు ఎక్కించుకొని లక్షల రూపాయలు కాజేసిన అక్రమార్కుల పై వెంటనే చర్యలు తీసుకోవాలని, దీనికీ బాద్యులు అయినా అప్పటి తహసీల్దార్ మరియు వీఆర్వో ల పై కూడా విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డోన్ ఆర్డిఓ నర్సింహులు కి డోన్ బిజెపి నాయకులు వినతిపత్రం ఇవ్వడం జరిగింది.



## అర్జీల పరిష్కారంలో అలసత్వం వద్దు



మన గళం, : ప్రజలు ఇచ్చే అర్జీల పరిష్కారంలో అలసత్వం చేయొద్దని, సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు కృషి చేయాలని నగరపాలక అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ అధికారులను ఆదేశించారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 17 అర్జీలు వచ్చాయి. వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అదనపు కమిషనర్ తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ఇంచార్జీ ఎస్ఈ శేషసాయి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, ఆర్ఓ జునైద్, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

వచ్చిన విన్నపాల్లో కొన్ని..

1. 20వ వార్డు వాసవి నగర్, సవత్ నగర్ ప్రాంతాల్లో రహదారులు, డ్రైనేజీ కాలువలు నిర్మించాలని స్థానికులు కె.మహేశ్వరయ్య, టి.సురేష్ చౌదరి విన్నవించారు.
2. మద్దూర్ నగర్ మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ వెనుక ఉన్న పార్కును అభివృద్ధి చేయాలని స్థానిక కార్పొరేటర్ జె.రమణమ్మ వినతిపత్రం అందజేశారు.
3. కల్లూరు శివప్ప నగర్, నాగిరెడ్డి నగర్ ప్రాంతాల్లో గత 4 నెలలుగా తాగునీటి సమస్య ఉందని స్థానికులు దౌలత్ బాషా, శివరాములు, హుస్సేన్ బాషా తదితరులు విన్నవించారు.
4. బెంగుళూరు నివాసి శ్రీస్వామి... వెంకటరమణ కాలనీ రోడ్ నెంబర్ 2 నందు సీసీ డ్రైనేజీ కాలువపై మరుగుదొడ్డి, బెడ్ నిర్మిస్తున్నాడని, వాటి కింద తమ పైప్‌లైన్లు ఉన్నాయని, సదరు నిర్మాణం తొలగించాలని స్థానికులు వెంకటేష్, గోపాల్ రెడ్డి, రమేష్ కోరారు.

## సిపిఎం మాజీ జిల్లా కార్యదర్శి రాష్ట్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ డి షడ్రక్ 5వ వర్ధంతి

మన గళం కోడుమూరు: కర్నూలు జిల్లా కోడుమూరు పట్టణంలో స్థానిక సిపిఎం కార్యాలయంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు మాజీ జిల్లా కార్యదర్శి రాష్ట్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ డి షడ్రక్ గారి 5వ వర్ధంతి సుందరయ్య భవన్లో జరిగింది పార్టీ సీనియర్ నాయకులు కరీం భాషా టీ వీరన్న షడ్రక్ గారి చిత్రపటానికి పూలమాలవేసి ప్రారంభించారు అనంతరం పార్టీ మండల కార్యదర్శి కే రాజు పార్టీ మండల నాయకులు గపూర్మియా సిఐటియు మండల కార్యదర్శి జిపి వీరన్న మాట్లాడారు కామ్రేడ్ షడ్రక్ కర్నూలు జిల్లాలో మూడుసార్లు ఉమ్మడి జిల్లా కార్యదర్శిగా పనిచేశారు ఆయన విద్యార్థి దశ నుండి అలుపెరుగని పోరాటాలు చేసి కార్మిక నాయకునిగా పెద్ద పేరు తెచ్చుకున్నారు పేపర్ మిల్లు ఉద్యమంలో ప్రాణాలు సైతం లెక్కచేయకుండా కార్మికుల హక్కుల కోసం తన ఉద్యోగాన్ని కూడా వదిలేసి కార్మికుల కోసం కార్మిక నాయకుడిగా ఎదిగారు అలాంటి మహానుభావుడు మన మందు లేకపోవడం చాలా బాధాకరం జిల్లాలో సిపిఎం పార్టీని

ఎంతో పట్టుదలతో ముందుకు నడిపించారు అలాంటి మహానుభావుని ఆశయాలను



ముందుకు నడిపిద్దామని నాయకులన్నారు అనంతరం పార్టీ సభ్యులందరూ షడ్రక్ గారికి ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో శ్రీరాములు మునుస్వామి అర్జున్ నాగరాజు బుడ్డప్ప తాయప్ప కరీశంకర్ తదితరులు పాల్గొన్నారు

## కర్నూల్ నుంచి బళ్లారి నాలుగు వరుసల రోడ్డు వేయాలని సిపిఎం పార్టీ శ్రేణులు పాత బస్టాండ్ నందు రాస్తారోకో

మన గళం కోడుమూరు: సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆ పార్టీ మండల కార్యదర్శి రాజు అధ్యక్షతన కర్నూల్ నుండి బళ్లారి వరకు నాలుగు వరుసల రహదారివేయాలని సిపిఎం పార్టీ శ్రేణులు పాత బస్టాండ్ నందు రాస్తారోకో నిర్వహించారు ఈ సందర్భంగా సిపిఎం పార్టీ నాయకులు గఫూర్ మియ మాట్లాడుతూ నిన్ననే కేంద్రమంత్రి నితిన్ గట్కరి గారు ఆంధ్రప్రదేశ్లో రహదారులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేశారు చాలా రహదారులు అందులో చేర్చారు కానీ కర్నూల్ నుండి బళ్లారికి వెళ్లే రహదారి ట్రాఫిక్ చాలా పెరిగింది ఇక్కడి నుండి బళ్లారి, హొస్పేట్, గోవా, రాయచూరు లాంటి ప్రాంతాలకు నిత్యం వాహనాలు తిరుగుతూ ఉంటాయి . అలాగే కర్ణాటకలో జిందాల్ ఫ్యాక్టరీ వచ్చినప్పుడు నుండి భారీ వాహనాలు తిరగడం చాలా ఎక్కువైనాయి ట్రాఫిక్ రద్దీ చాలా పెరిగిపోయినది ఎక్కడ చేసినా రోడ్డు ప్రమాదాలు చాలా భయంకరంగా జరుగుతున్నాయి సిపిఎం పార్టీగా చాలా కాలం నుండి నాలుగు వరుసల రహదారి వేయాలని ఆందోళన చేస్తున్నాం ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం ఆలోచించి కర్నూలు నుండి బళ్లారికి నాలుగు వరుసల రహదారివేసి కోడుమూరు లో బైపాస్ రోడ్డు ఏర్పాటు చేయాలని వారు అన్నారు పెరుగుతున్న ట్రాఫిక్ ని దృష్టిలో ఉంచుకొని రహదారిని పెద్దగా చేస్తే



ప్రయాణికులు సురక్షితంగా వాళ్ళ గమ్యస్థానాలు చేరుతారు ప్రస్తుతం కేంద్రం రహదారుల కొరకు పెద్ద ఎత్తున నిధులు కూడా కేటాయించింది అందులో కర్నూల్ రోడ్డు ను దృష్టిలో ఉంచుకొని రోడ్డు వేయాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో వీరన్న బుడ్డప్ప కరీం బాషా నాగరాజు జిపి వీరన్న శ్రీరాములు అర్జున్ తాయప్ప మునుస్వామి తదితరులు పాల్గొన్నారు

## చట్టపరంగా న్యాయం చేస్తాం



మనగళం, కర్నూలు క్రైం : కర్నూల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో సోమవారం అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన బాధితుల నుంచి ఆయన వినతులు స్వీకరించారు. నిరుద్యోగి అయిన నా కుమారునికి జిల్లా కోర్టులో ప్రభుత్వ ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి కర్నూల్ కి చెందిన హరిప్రసాద్, మురళీధర్ రెడ్డి రూ. 4 లక్షలు తీసుకొని మోసం చేశారని సత్య సాయి జిల్లా, ఎన్పి కుంట గ్రామానికి చెందిన ఎస్ .అమిర్ బాషా ఫిర్యాదు చేశారు. శ్రీనివాసాచారి అనే వ్యక్తి ఫైనాన్స్ కార్లను డబ్బుల కొరకు తాకట్టు పెట్టి మోసాలకు గురి చేస్తున్నాడని తనతో పాటు వెంకటేశ్వర రెడ్డి, వీరేష్, అసలుద్దీన్ ల నుండి మొత్తం రూ. 10 లక్షలు తీసుకుని మోసం చేశాడని ఆస్పరి మండలం, బిన్ని గేరి గ్రామానికి ఈరన్న ఫిర్యాదు చేశారు. గోడౌన్ ఖాళీ చేయకుండా, బాడుగ ఇవ్వకుండా కర్నూలు ఒన్ టౌన్ కి చెందిన మహబూబ్ బాషా దౌర్జన్యం చేస్తున్నాడని కల్లూరు ఎస్టేట్ కి చెందిన తిరుపతి రెడ్డి ఫిర్యాదు చేశారు. మా ఇంటి రస్తాను కబ్జా చేసిన వారి పై చర్యలు తీసుకోవాలని కర్నూలు, మాధవ నగర్ కు చెందిన ఆయేషా భేగం పోలీసులను ఆశ్రయించారు. పొలం ఆక్రమించుకోవాలని బంధువులు దాడి చేసి చంపడానికి ప్రయత్నిస్తున్నారని సి. బెళగల్ మండలం, బ్రహ్మణ దొడ్డి గ్రామానికి చెందిన ఫక్కీరప్ప ఫిర్యాదు చేశారు. తన కుమారుడైన వెంకటేశ్వర ఆచారి తన బాగోగులు చూసుకోకుండా కర్నూలు పెద్దాసుపత్రి వద్ద రోడ్డు మీద వదిలి పెట్టి వెళ్లాడని కర్నూలు, ఇందిరాగాంధి నగర్ కు చెందిన మున్నెమ్మ ఫిర్యాదు చేశారు. కుమారుడు హరిక్రిష్ణ మద్యం తాగి రాత్రి 12 గంటల తర్వాత వచ్చి డబ్బులు ఇవ్వాలంటూ ఇంటిలోని వస్తువులను పగలగొడుతున్నాడని కర్నూలు, జనార్ధన్ నగర్ కు చెందిన నాగమణి ఫిర్యాదు చేశారు. విచారించి బాధితులకు న్యాయం చేస్తామని ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా హామీ ఇచ్చారు.

# అన్నదాతలను ఆదుకోండి



- పంటసాగుకు సరిపడా ఎరువులను అందించండి
- మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాష

మనగళం, నంద్యాల కూటమి ప్రభుత్వం ఖరీఫ్ సీజన్లో పంటసాగుకు సరిపడా ఎరువులను అందించి అన్నదాతలను ఆదుకోవాలని రాజకీయాలపైన, ప్రత్యర్థి నేతలపైన దృష్టిపెట్టడం సరికాదని, రైతులపైన దృష్టిసారించాలని వారి కష్టాలను, సమస్యలను తీర్చాలని నంద్యాల మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి పేర్కొన్నారు.సోమవారం స్థానిక వైఎస్సార్సీపీ కార్యాలయంలో నియోజకవర్గంలో ఎరువుల పంపిణీలో జరుగుతున్న అవకతవకలపై, తద్వారా రైతన్నలు పడుతున్న ఇబ్బందులపై మీడియా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఇసాక్ బాష, రాష్ట్ర మాజీ మార్కెఫెడ్ చైర్మన్ పీపీ నాగి రెడ్డి, గోస్పాడు మండలం సొసైటీ మాజీ చైర్మన్ రామసుబ్బా రెడ్డి, ఎం కృష్ణాపురం సర్పంచ్ కోటి రెడ్డి, శీలం శివనాగి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే శిల్పారవిచంద్రకిషోర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాష, రాష్ట్ర మాజీ మార్కెఫెడ్ చైర్మన్ పి పి నాగిరెడ్డిలు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నదాలపై నిర్లక్ష్యం వహిస్తున్నాడని, ఖరీఫ్ సీజన్ లో పంటల సాగుకు సిద్ధం అయిన రైతన్నలకు సంవృద్ధిగా సాగునీరు అందించలేకపోతున్నారని, అలాగే ఎరువులను సరిపడా పంపిణీ చేయలేక రైతన్నలను ఇబ్బందులకు గురిచేస్తున్నాడని ఆరోపించారు. 40 సంవత్సరాల రాజకీయ అనుభవం ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారంలోకి వస్తే కష్టాలు తీరుస్తాడని గంపెడాశతో ఉన్న రైతులను కష్టాల్లోకి నెట్టాడని గతంలో రైతులపై బుల్లెట్ల వర్షం కురిపించాడని అన్నారు. అన్నదాత సుఖీభవ అంటూ మాటలవరకే పరిమితం అయ్యాడని, అధికారంలోకి వచ్చి సంవత్సరం మూడు నెలలు కావస్తున్నా రైతులు దయనీయ పరిస్థితిలో ఉన్నారని అన్నారు. కూటమి ప్రభుత్వంలో రైతులకు కష్టాలు, నష్టాలు, క్షామం తాండవిస్తోందని విమర్శించారు. సకాలంలో వర్షాలు కురిసినా ఎరువుల లభ్యత ఉన్నాకూడా రైతులకు యూరియా పంపిణీ అరకొరగా అందిస్తు రైతన్నలను కన్నీరు పెట్టిస్తున్నారని పేర్కొన్నారు. నంద్యాల నియోజకవర్గంలోని గోస్పాడు, నంద్యాల మండలాలలో రైతులకు అందిచాల్సిన యూరియా ఎరువుల పంపిణీలో టీడీపీ నాయకులు జోక్యంతో రైతులకు అందాల్సిన ఎరువులు టీడీపీ నాయకుల గోడౌన్లకు తరలిపోతున్నాయని, అధికారులు చేయాల్సిన పనులను కూటమి నేతలు చేస్తూ తను పార్టీకి చెందిన వారికి మాత్రమే ఎరువులు అందేలా చూస్తున్నారని ఆరోపించారు. గోస్పాడు మండలం సాంబవరం గ్రామంలో ఫీల్డ్ అసిస్టెంట్ దూదేకుల వెంకటరమణ టీడీపీకి చెందిన రైతులకు మాత్రమే ఎరువులను పంపిణీ చేశాడని, ఎరువుల పంపిణీ విషయంలో ఫీల్డ్ అసిస్టెంట్ ప్రమేయం ఏమిటని ప్రశ్నించారు. జూలేపల్లి గ్రామంలో పెద్ద సుబ్బా రెడ్డి, రెడ్డి రవి అనే టీడీపీ నాయకులు ఎరువుల పంపిణీ విషయంలో జోక్యం చేసుకోవడం జరిగిందన్నారు. జిల్లెల గ్రామంలో రైతులకు అందించాల్సిన ఎరువులను లారీ నుండి అక్కడికక్కడే చంద్రశేఖర్రెడ్డి అనే టీడీపీ నేత తరలించడం జరిగిందని, అలాగే నెహ్రూనగర్ లో వెలుగొండా రెడ్డి, రమణా రెడ్డి అనే టీడీపీ నేతలు ఎరువుల పంపిణీలో జోక్యం చేసుకున్నారని చాబోలు గ్రామంలో రెండు లారీల ఎరువుల లోడ్ వస్తే టీడీపీకి చెందిన ఇద్దరు నేతలు జోజి రెడ్డి, జయచంద్రారెడ్డిలు చెరో లారీ లోడ్ ను అక్కడి నుండి తరలించారని ఇది అంతా ఎరువుల పంపిణీలో కూటమి నేతల నిర్వాహకం అని తెలిపారు. జిల్లా వ్యవసాయశాఖ అధికారి కుర్చీలో కూడా టీడీపీ నాయకులు కూర్చోవడం జరుగుతుందని అన్నారు. రైతులకు అందాల్సిన ఎరువులు బ్లాక్ మార్కెట్ కు తరలిపోతున్నాయని, కృత్రిమ ఎరువుల కొరతను సృష్టిస్తున్నారని అన్నారు. రైతులకు భరోసా ఉండదు. ఉండబోదని సాక్షాత్తు సీఎం చంద్రబాబు నాఖ్యలు చేయడంలో నిజం దాగి ఉందని, నేడు నిజంగానే రైతులకు అన్యాయం చేస్తున్నాడని విమర్శించారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి ఏడాది రైతులకు అన్నదాత సుఖీభవ పథకం ద్వార 20వేల రూపాయలు ఇవ్వాల్సి ఉండగా రెండవ సంవత్సరం అన్నదాత సుఖీభవ పథకం ద్వార కేవలం 5 వేల రూపాయలు రైతన్నలకు అందించి గొప్పలు చెప్పుకుంటున్నారని ఆరోపించారు. షరతులు లేకుండా పథకాలు ఇస్తామని ఇచ్చిన హామీలు ఎక్కడికి పోయాయని ఎద్దేవా చేశారు. నేడు రైతులు యూరియా కొరతతో, సబ్సీడీ లేక, పంట దిగుబడులకు ధరల స్థిరీకరణ లేక అన్నదాతలు అనేక ఇబ్బందులు వడుతున్నారని, రైతుల సమస్యలను, కష్టాలను సంబంధిత అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించి తీర్చాలని, రైతన్నలకు మంచి చేసేందుకు దేవుడు సీఎం చంద్రబాబు నాయుడికి నుంచి మనస్సు ప్రసాదించాలని వేడుకుంటున్నామన్నారు.



# బాక్సింగ్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా ఫయాజ్

మనగళం, నంద్యాల జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ కార్యదర్శి ఫయాజ్ ఇటీవల విశాఖపట్నంలో జరిగిన ఆంధ్ర బాక్సింగ్ అసోసియేషన్ ఎన్నికలలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగింది. ఈ సందర్భంగా సోమవారం నంద్యాల మధుమణి ఆసుపత్రి సమావేశ భవనంలో, జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, అసోసియేషన్ లీగల్ అడ్వైజర్ అలీ హుస్సేన్ నిర్వహణలో జరిగిన అభినందన కార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు, నంద్యాల జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ చైర్మన్ డాక్టర్ రవి కృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొని ఫయాజ్ ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ, నంద్యాల జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ ఏర్పడిన తర్వాత జిల్లాలో బాక్సింగ్ అభివృద్ధికి కృషి చేసిన ఫయాజ్ బాక్సింగ్ రాష్ట్ర సంఘం కార్యవర్గానికి ఎన్నిక కావడం అభినందించదగ్గ విషయం అన్నారు. నంద్యాలలో బాక్సింగ్ అభివృద్ధికి శిక్షణ శిబిరాలు నిర్వహించడానికి సహకరిస్తామన్నారు. క్రీడాకారులు మంచి కోచ్ శిక్షణలో క్రమశిక్షణతో, అంకితభావంతో నిరంతర సాధన ద్వారా విజయాలు సాధించవచ్చున్నారు. లీగల్ అడ్వైజర్ అలీ హుస్సేన్ మాట్లాడుతూ రాష్ట్రస్థాయి టోర్నమెంట్లు నంద్యాలలో నిర్వహిస్తామన్నారు. ఫయాజ్ మాట్లాడుతూ నంద్యాల జిల్లా నుండి రాష్ట్ర జాతీయ బాక్సింగ్ క్రీడాకారులను తయారు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ లీగల్ అడ్వైజర్ అలీ హుస్సేన్, నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షులు సోమేసుల నాగరాజు, నంద్యాల బాక్సింగ్ ఇంచార్జ్ సర్దార్, బనగానపల్లె బాక్సింగ్ కోచ్ లు చంద్ర మహబూబ్ బాషా, ఆత్మకూరు ఇంచార్జ్ ఉపేంద్ర, అసోసియేషన్ సభ్యులు మద్దిలేటి, ప్రసాద్ ,జస్వంత్, షానవాజ్, క్రీడాకారులు పాల్గొన్నారు.




క్రమశిక్షణతో కూడిన నిరంతర సాధన క్రీడలలో విజయానికి దోహదపడతాయి -డాక్టర్ రవి కృష్ణ

# రెవెన్యూ, సర్వే అంశాలపై ప్రత్యేక దృష్టి సారించండి

- జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

మనగళం, నంద్యాల/ఆత్మకూరు: ప్రజా సమస్యల పరిష్కార వేదికకు ఎక్కువ శాతం రెవెన్యూ, సర్వే అర్జీలే వస్తాయని, వాటిని పగడ్బందీగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఆత్మకూరు డివిజన్ కేంద్రంలోని ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక"కు జిల్లా కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేస్ బై కేస్ అర్జీలను నివృత్తి చేసేలా దృష్టి సారించాలన్నారు. రీఓపెన్ కేసులను త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజా ఫిర్యాదులకు సంబంధించి ఎక్కువ శాతం బేతంచెర్ల, పాణ్యం, నంద్యాల (రూరల్), రుద్రవరం, బనగానపల్లి, కొత్తపల్లి, జూపాడు బంగ్లా మండలాల్లో ఉన్నాయని, వాటిపై ప్రత్యేక దృష్టి సారించి త్వరితగతిన ఎప్పటికప్పుడు పరిష్కరించేలా కృషి చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నీడ్ బేస్డ్ పై ప్రత్యేక దృష్టి సారిస్తుందని, అందులో చాగలమర్రి, ఆత్మకూరు, ప్యాపిలి, గడివేముల, కోవెలకుంట్ల, ఆళ్లగడ్డ, డోన్ మండలాల్లో తక్కువ శాతం పురోగతి సాధించారన్నారు. ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లు ప్రత్యేక దృష్టి సారించి మంగళవారం నాటికి పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదే విధంగా వాట్సాప్ గవర్నర్స్, మనమిత్ర పై ప్రజలకు అవగాహన కల్పించేలా గ్రామ, మండల, నియోజకవర్గాల్లో ర్యాలీలు నిర్వహించేలా చూడాలన్నారు.

న్యాయం చేయండి....

1) ఆత్మకూరు మండల, పాములపాడు గ్రామానికి చెందిన బి.బాల స్వామి తనకున్న రెండు ఎకరాల ఎనబై సెంట్ల భూమిని శ్రీశైలం కుడి మెయిన్ కెనాల్ కోసమని ప్రభుత్వ భూమిగా ఆన్లైన్ లో నమోదు చేశారని తెలిపారు. సదరు భూమి పరిశీలించి పట్టా భూమిగా మార్చేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు అర్జీ సమర్పించారు.

2) బండి ఆత్మకూరు మండలం బోధనం గ్రామానికి చెందిన జి.పెద్దన్న తనకున్న భూమి ఆర్ఓఆర్ క్రింద నోటీసులు ఇవ్వడం జరిగిందన్నారు. స్పీకింగ్ ఆర్డర్స్ ఇవ్వకుండానే తన పేరును ఆన్లైన్ నుండి తొలగించారని కలెక్టర్ కు దరఖాస్తు అందజేశారు.

3) కొత్తపల్లి మండలం, పెద్ద గుమ్మడాపురం గ్రామానికి చెందిన 39 ఎస్సీ కుటుంబాలు వారికి చెందిన భూములు వివిధ కారణాల వల్ల ఆన్లైన్ లో డిస్ప్యూట్ అని నమోదు చేయడం జరిగిందన్నారు. ఈ కారణం వలన ప్రభుత్వం నుంచి ఆర్థిక లబ్ది అందడం లేదన్నారు. తగిన చర్యలు తీసుకుని న్యాయం చేయాలని వారు జిల్లా కలెక్టర్ కు అర్జీ సమర్పించారు. కార్యక్రమంలో ఆత్మకూరు ఆర్డీఓ నాగజ్యోతి, ఆత్మకూరు తహసీల్దార్ రత్న రాధిక, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# నులిపురుగుల నివారణతో పరిపూర్ణ ఆరోగ్యం



మనగళం, నంద్యాల : నులిపురుగుల నివారణ కోసం చిన్నారులకు ఇచ్చే ఒక్క అల్బెండజోల్ మాత్ర వారికి సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండేందుకు తోడ్పడుతుందని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా పేర్కొన్నారు. సోమవారం డివిజన్ కేంద్రం ఆత్మకూరు లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం అనంతరం రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమంలో భాగంగా నులిపురుగుల నివారణకు సంబంధించిన పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా అన్ని అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలు, పాతశాలలు (ప్రభుత్వ, ప్రైవేటు), జూనియర్ కళాశాలు, ఐటిఐ, పాలిటెక్నిక్ కళాశాలలో ఉన్న చిన్నారులు, విద్యార్థులకు నులి పురుగు నివారణ మాత్రలు (అల్బెండజోల్) అందజేయాలన్నారు. ఈ మాత్రలను తీసుకోవడం వల్ల రక్తహీనతను నిర్మూలించడంతో పాటు పోషకాహార ద్వారా వ్యాధినిరోధక శక్తి మెరుగుపడుతుందని జిల్లా కలెక్టర్ కు తెలిపారు. ఒకవేళ ఆగస్టు 12వ తేది పొరపాటున సదరు మాత్రలు తీసుకొని వారికి మరల ఆగస్టు 20వ తేదిన మాప్-అప్ కార్యక్రమం ద్వారా ఇవ్వడం జరుగుతుందన్నారు. జ్వరం ఉన్నపుడు ఈ మాత్రలను తీసుకోకూడదని సూచించారు. కార్యక్రమంలో ఆత్మకూరు ఆర్డీఓ నాగజ్యోతి, ఆత్మకూరు తహసీల్దార్ రత్న రాధిక, మండల స్థాయి వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులతో సంపూర్ణ ఆరోగ్యం



మనగళం, నంద్యాల/ఆత్మకూరు: ప్రకృతి సేద్యం ద్వారా పండించే పంటలతో సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటామని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా పేర్కొన్నారు. సోమవారం ఆత్మకూరు ఆర్డీఓ కార్యాలయ ఆవరణంలో ఘన జీవామృతం ద్వారా ఉత్పత్తి చేసిన ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎటువంటి రసాయనాలను, పురుగుమందులు ఉపయోగించకుండా భూమిని, నీటిని సంరక్షిస్తూ, పర్యావరణానికి హాని చేయని ప్రకృతి వ్యవసాయం ద్వారా పంట ఉత్పత్తులను పండించాలని, దీంతో ప్రజల ఆరోగ్యం, పర్యావరణ వ్యవస్థ మెరుగు పడుతుందన్నారు. అనంతరం ప్రకృతి వ్యవసాయం ద్వారా ఉత్పత్తి చేసిన కూరగాయలు, ఘన జీవామృతాన్ని జిల్లా కలెక్టర్ రూ.200 చెల్లించి కొనుగోలు చేశారు. జిల్లా కలెక్టర్ వెంట ఆత్మకూరు ఆర్డీఓ నాగజ్యోతి, ఆత్మకూరు తహశీల్దార్ రత్న రాధిక తదితరులు ఉన్నారు.


# బాధ్యతాయుతంగా సమస్యలను పరిష్కరించాలి



- జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్

మనగళం, నంద్యాలం : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పిజిఆర్ఎస్ కార్యక్రమంలో అందిన దరఖాస్తులను బాధ్యతాయుతంగా.. అర్జీదారుడు సంతృప్తి చెందేలా పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్ అధికారులను ఆదేశించారు. నంద్యాల కలెక్టరేట్లోని ప్రజా సమస్యల పరిష్కార వేదిక సమావేశపు హాలులో సోమవారం జేసీ అధ్యక్షతన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసెల్ సిస్టం- పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి, పారదర్శకంగా విచారణ చేసి అర్జీదారునికి నాణ్యమైన పరిష్కారాన్ని చూపాలన్నారు. పెండింగ్, బియాండ్ ఎస్ఎల్ఏ, రీఓపెనింగ్ లేకుండా అర్జీదారుడు సంతృప్తి చెందేలా పరిష్కరించాలన్నారు. అనంతరం డీఆర్ఓ రాము నాయక్ తో కలిసి జేసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.

# అన్నదాతలను ఆదుకోవాలి



- జేసీకి వైసీపీ మాజీ ఎమ్మెల్యేల వినతి

మనగళం, నంద్యాల : రైతన్నల కంటకన్నీరు చూడవద్దని... ఎరువులను అందించి అన్నదాత లను ఆదుకోవాలని కోరుతూ నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్ కు వైసీపీ మాజీ ఎమ్మెల్యేలు కాటసాని రామిరెడ్డి, గంగుల బిజేంద్రారెడ్డి, శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాషా, జెడ్పీ చైర్మన్ పాపిరెడ్డి, మాజీ మార్కెఫెడ్ చైర్మన్ పీపీ నాగిరెడ్డి, గోస్పాడు మాజీ సొసైటీ అధ్యక్షుడు రామసుబ్బారెడ్డి, నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ

సందర్భంగా వారు మాటాడుతూ...రైతులకు ఎరువులను పంట సాగుకు సరిపడేంత అందించాలన్నారు. గ్రామాల్లో రైతులను విభజించి పార్టీలను ఆపాదించి కేవలం టీడీపీకి చెందిన రైతులుగా భావించిన వారికి మాత్రమే ఎరువులను అందజేస్తూ మిగతా రైతులకు అన్యాయం చేస్తున్నారని తెలిపారు. ఎరువుల పంపిణీ కూడా పార్టీ కార్యక్రమంగా చేస్తూ సంబంధించని వారిచే ఎరువులను పంపిణీ చేస్తున్నారని ఆరోపించారు. ఇందుకు సంబంధించిన సాక్షాధారాలతో జాయింట్ కలెక్టర్ కు తెలియజేసి రైతన్నలకు ఎరువులు అందించి ఆదుకోవాలని కోరడం జరిగిందని తెలపారు. గత ప్రభుత్వంలో ఆర్ బీకేల ద్వార సకాలంలో సంవృద్ధిగా ఎరువులను అందించామని, నేడు సరిపడేంత ఎరువుల నిల్వలు ఉన్నాయని చెబుతున్న అధికారులు రైతులకు ఎందుకు అందించడం లేదో చెప్పాలన్నారు. ఎరువుల కొరతను సృష్టిస్తున్నారని, రైతులకు ఎరువులు అందకపోతే పంట నష్టం సంభవిస్తుందని రైతన్నలను కష్టాల్లో నెట్టే పరిస్థితి లేకుండా తక్షణమే అధికారులు స్పందించి ప్రతి రైతును ఆదుకోవాలని కోరారు.

# శ్రీశైలం మల్లన్నకు పల్లకీ ఉత్సవం

మనగళం శ్రీశైలం : లోకకల్యాణంకోసం దేవస్థానం ఈ రోజు (03.08.2025) రాత్రి శ్రీ స్వామిఅమ్మవార్లకు పల్లకీ ఉత్సవం నిర్వహిస్తోంది. ఈ పల్లకీ ఉత్సవం ప్రతి ఆదివారం, పౌర్ణమి మరియు మూలా నక్షత్రం రోజులలో దేవస్థాన సేవగా (సర్కారి సేవగా) జరిపించబడుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా అమ్మవారి ఆలయ ఆశీర్వచన మండపంలో లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవాసంకల్పాన్ని పఠిస్తారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతిపూజ జరిపించబడుతుంది.. అనంతరం శ్రీ స్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకీలో వేంచేబు చేయించి శాస్త్రోక్తంగా షోడశోపచారపూజలు జరిపించబడుతాయి.



# సాంస్కృతిక కార్యక్రమాలు

మనగళం శ్రీశైలం : దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా (నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా) ఈ రోజు (03.08.2025) వేదగాయత్రి నృత్య కళాక్షేత్రం, విశాఖపట్నం వారిచే కూచిపూడి నృత్యం కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ కూచిపూడి నృత్యం కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమములో వినాయకకౌత్వం, తాండవం శివ తాండవం, నటేశకౌత్వం, భో.. శంభో, మహాదేవశివ, లింగాష్టకం, అయిగిరినందిని తదితర గీతాలకు శ్రీదేవి, కీర్తి, వైష్ణవి, మక్షిత, కావ్య, కీర్తిక తదితరులు నృత్యప్రదర్శన చేయడం జరుగుతోంది. కాగా ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజూ హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల



పరిరక్షణలో భాగంగా %ావ% నిత్యకళారాధన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.

# సాంస్కృతిక కార్యక్రమాలు

మనగళం శ్రీశైలం : దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా (నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా) ఈ రోజు (04.08.2025) శ్రీ కళా క్షేత్ర డాన్స్ అకాడమి, విజయవాడ వారిచే కూచిపూడి నృత్య కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ కూచిపూడి నృత్య కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమములో గణపతికౌత్వం, మూషికవాహన, తాండవనృత్యం, ఓం నమశ్శివాయా, శివతాండవం, భో శంభో, మహాప్రాణ దీపం తదితర గీతాలకు శ్వేత, కుందన, హేమ దుర్గ, %ూూ% కావ్యరచన, మోక్ష, మేఘన తదితరులు నృత్యప్రదర్శన చేయడం జరుగుతోంది. కాగా ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజూ హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా కార్యక్రమాలు నిత్యకళారాధన నిర్వహించబడుతున్నాయి.




# వైద్యశాల సమస్యల పరిష్కారానికి కృషి: కలెక్టర్

మనగళం శ్రీశైలం : సున్నిపెంట ప్రభుత్వ వైద్యశాలలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని నంద్యాల కలెక్టర్ రాజకుమారి అన్నారు. వైద్యశాలను ఆదివారం తనిఖీ చేసి అక్కడ అందుతున్న వైద్య సేవలు, నెలకొన్న సమస్యలపై ఆమె ఆరా తీశారు. ప్రజలు ఎంతో నమ్మకంతో ప్రభుత్వ వైద్యశాలకు వస్తారని, వారి నమ్మకాన్ని పోగొట్టకుండా వైద్య సేవలు అందించాలని సిబ్బందికి సూచించారు. అనంతరం మనగళం తో కలెక్టర్ మాట్లాడారు.





# శ్రీశైల మల్లన్న సన్నిధిలో ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి

మనగళం శ్రీశైలం : క్షేత్రమైన శ్రీశైలంలో ఏపీ హై కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాగూర్ ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. ఆలయ రాజగోపురం వద్ద ప్రధాన న్యాయమూర్తి దంపతులకు ఈవో ఎం.శ్రీనివాసరావు, పలు వురుఅధికారులు, అర్చక స్వాము లు ఆలయ మర్యాదలతో ఆహ్వానం పలికారు. శ్రీ స్వామి అమ్మవార్ల ప్రత్యేక పూజలు అనం తరం వేద పండితులు వేద ఆశీర్వచనాలు వల్లించగా.. ఈవో శేష వస్త్రం, లడ్డూ ప్రసాదాలు, చిత్రపటంతో ప్రధాన న్యాయమూర్తిని సత్కరించారు. శ్రీ స్వామి అమ్మవార్ల చిత్రపటాన్ని అందజేస్తున్న ఈవో



# లోకకల్యాణార్థం పంచమఠాలలో పూజాదికాలు



మనగళం శ్రీశైలం : లోక కల్యాణార్థం పంచమఠాలలో ఈ రోజు (04.08.2025) ఉదయం విశేషంగా అభిషేకం, పుష్పార్చనలు జరిపించబడ్డాయి. ముందుగా ఘంటామఠంలో ఆ తరువాత వరుసగా భీమశంకరమఠం, విభూతిమఠం, రుద్రాక్షమఠం, సారంగధర మఠాలలో ఈ పూజాదికాలు జరిపించడం జరిగింది. కాగా ఈ రోజు జరిగిన విశేషపూజాదికాలలో ముందుగా అర్చకస్వాములు లోకకల్యాణ సంకల్పాన్ని పఠించారు. ఈ సంకల్పంలో దేశం శాంతి సౌభాగ్యాలతో విలసిల్లాలని, ప్రకృతి వైపరీత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి దేశం పాడిపంటలతో తులతూగాలనీ, జనులందరికీ ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాల మరణాలు రాకుండా ఉండాలనీ, దేశంలో అగ్నిప్రమాదాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని ఘంటామఠంలోని గణపతికి పూజాదికాలు నిర్వహించబడ్డాయి. తరువాత అన్ని మఠాలలో సంప్రదాయబద్ధంగా అభిషేకాది అర్చనలను నిర్వహించబడ్డాయి. కాగా శ్రీశైల సంస్కృతిలో చాలాకాలం పాటు మఠాలు ప్రధానపాత్ర పోషించాయి. ప్రస్తుత సాధారణశకం 7వ శతాబ్దం నుంచి నిర్మించబడ్డ ఈ మఠాలు, గర్భాలయం, అంతరాలయం, ముఖమండపం లాంటి నిర్మాణాలను కలిగివుండి, చూడటానికి ఆలయాల మాదిరిగానే కనిపిస్తాయి. కొన్ని శతాబ్దాల నుండి కూడా ఈ మఠాలన్నీ క్షేత్ర ప్రశాంతతలోనూ, ఆలయ నిర్వహణలోనూ, ఆధ్యాత్మికపరంగా, భక్తులకు సదుపాయాలను కల్పించడంలోనూ ప్రధాన భూమికను వహించాయి. శ్రీశైలంలో కొన్ని మఠాలు కాలగర్భములో కలిసిపోగా, ప్రస్తుతం ఆలయానికి దగ్గరలో వాయువ్య భాగాన ఘంటామఠం, భీమశంకరమఠం, విభూతిమఠం, రుద్రాక్షమఠం, సారంగధరమఠం అనే మఠాలు పంచమఠాలనే పేర్లతో పిలువబడుతున్నాయి. కాగా శిథిలావస్థలో ఉన్న ఈ మఠాలలో ఘంటామఠం, విభూతిమఠం, రుద్రాక్షమఠాలను దేవస్థానం పూర్తిగా పునరుద్ధరించింది. ప్రాచీన నిర్మాణశైలికి ఎలాంటి విఘాతం కలుగకుండా ఈ పునర్నిర్మాణ పనులు పూర్తి చేయబడ్డాయి. అదేవిధంగా భీమశంకర మఠానికి తగు మరమ్మతులు కూడా చేయబడ్డాయి. ఈ మఠాలలోని దేవతామూర్తులకు నిత్యధూపదీప నివేదన కైంకర్యాలు జరిపించడం జరుగుతుంది.

# శ్రీశైలంలో నూరు,మీటర్ల పరిధిలో పిల్లలకు ఎలాంటి జంక్ ఫుడ్ కానీ కూల్ డ్రింక్స్ కానీ అమ్మ రాదని సీఐ, జి వరప్రసాదరావు తెలిపారు

మనగళం శ్రీశైలం వరప్రసాదరావుఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వుల మేరకు నంద్యాల జిల్లా %రీ% శ్రీ అదిరాజ్ సింగ్ రాణా ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు ఆత్మకూరు %ణ్యా% రామాంజనేయ నాయక్ గారి సూచనల మేరకు శ్రీశైలం సీఐ, జి. ప్రసాదరావు మరియు సిబ్బంది రాజేంద్ర కుమార్, రఘునాథుడు, బాలకృష్ణ, నాను నాయక్ తో కలిసి శ్రీశైలంలో గల హైస్కూలు మరియు మిగిలిన పాఠశాలల నుండి 100 మీటర్ల దూరం లోపు ఉన్న షాపులలో గుట్కా, ఖైనీ సిగరెట్ల కొరకు తనిఖీలు నిర్వహించి, అదేవిధంగా విద్యార్థులకు జంక్ ఫుడ్ మరియు కూల్ డ్రింక్స్ అమ్మ రాదని దుకాణ యజమానులకు సూచనలు పైఅధికారుల ఆదేశాల మేరకు ఈ విషయాన్ని దుకాణదారులకు తెలపడం జరిగింది. అని సిఐ,జి , వరప్రసాదరావు వారి సిబ్బందితో కలిసి దుకాణదారులకు తెలిపారు



# కదం తొక్కిన విద్యార్థి లోకం

మనగళం, నంద్యాల : ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం రాష్ట్ర విద్యా వైజ్ఞానిక తరగతుల సందర్భంగా సోమవారం నంద్యాల పట్టణం లో విద్యార్థులు కదంతొక్కారు. పీడీఎస్ యూ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో పద్మావతి నగర్ నుండి రామకృష్ణ డిగ్రీ కళాశాల ఆడిటోరియం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం సభ నిర్వహించారు. విద్యారంగ సమస్యల పరిష్కారమే తమ లక్ష్యమని పీడీఎస్ యూ జిల్లా కార్యదర్శి రాంబాబు తెలిపారు.




# శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి అన్నప్రసాదానికి భారీ విరాళం

మనగళం శ్రీశైలం : ఈ రోజు (04.08.2025) దేవస్థానం నిర్వహిస్తున్న అన్నప్రసాదవితరణ పథకానికి విరాళం రూ.1,00,000/-లను శ్రీ సుబ్రహ్మణ్యం, సుమిత్ర, మదనపల్లి వారు అందజేశారు. ఈ మొత్తాన్ని అన్నప్రసాదవితరణ సహాయ కార్య నిర్వహణ అధికారి సతీష్ మల్లిక్, పర్యవేక్షకులు పి. దేవిక కు అందజేయడం జరిగింది. దాతకు తగు రశీదు, ప్రసాదాలు, శేషవస్త్రం అందజేయబడ్డాయి.



# శ్రీశైల క్షేత్రానికి పోటెత్తిన భక్తజనం




మనగళం శ్రీశైలం : ద్వాదశ జ్యోతిర్లింగం, అష్టాదశ శక్తి పీఠాల్లో ఒకటైన శ్రీశైల క్షేత్రానికి ఆదివారం భక్తులు పోటెత్తారు. రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర రాష్ట్రాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో శ్రీశైలానికి తరలివచ్చారు. పాతాళగంగాలో పుణ్యస్నానాలు ఆచరించిన అనంతరం ఆలయ క్యూ లైన్లలో బారులు తీరారు. దీంతో ఉచిత, శీఘ్ర, అతిశీఘ్ర క్యూ లైన్లన్నీ భక్తులతో కిక్కిరిశాయి.

# ఎన్టీఏ శ్రేష్ట విద్యార్థులను స్థానికులుగా పరిగణించాలి

మనగళం, కర్నూలు సిటీ : 2022లో కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎన్ టీ ఏ-శ్రేష్ట పథకం ద్వారా ఎన్నికై ఇతర రాష్ట్రాల్లో చదివిన ఎస్సీ విద్యార్థులను స్థానికులుగా పరిగణించాలని కాంగ్రెస్ పార్టీ మాజీ ఎస్సీ సెల్ చైర్మన్ ఎండ్లూరి లాజరస్ జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించారు. జాతీయ స్థాయిలో ప్రవేశ పరీక్ష ద్వారా ఉత్తమ ర్యాంక్ సాధించిన వారికి ప్రైవేట్ పాఠశాలల్లో ప్రవేశం కల్పిస్తారని ఆయన తెలిపారు. ఈ విద్యార్థులకు అంతర్జాతీయ ప్రమాణాలు కలిగిన ప్రభుత్వేతర సీబీఎస్ఈ పాఠశాలల నందు సీట్లు కేటాయిస్తారని, కేంద్ర ప్రభుత్వమే ఫీజులు మొత్తం చెల్లిస్తుందని తెలిపారు. అయితే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జారీ చేసిన జీ.ఓ.ఎంఎస్ నెంబర్:20 /12.05.2025 వలన తొమ్మిది నుండి ఇంటర్మీడియట్ వరకు ఏదైనా ఒక తరగతి ఇతర రాష్ట్రాలలో చదివిన విద్యార్థులను స్థానికేతరులుగా పరిగణిస్తుండటం మూలంగా ఇతర రాష్ట్రాల్లో చదివిన మా విద్యార్థులు ఉన్నత విద్యకు దూరం అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

## గోవా గవర్నర్ అశోక గజపతి రాజుతో...భేటీలు

(మన గళం న్యూస్ నెట్ వర్క్) : గోవా గవర్నర్ అశోక గజపతి రాజుతో పలువురు ప్రముఖ నేతలు భేటీ అయ్యారు. సోమవారం దేశ రాజధాని ఢిల్లీలో ఆయనను నేతలు కలిశారు.

గోవా గవర్నర్ శ్రీ అశోక గజపతి రాజు గారిని ఢిల్లీలో ఈరోజు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. మర్యాదపూర్వకంగా జరిగిన ఈ భేటీల్లో పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో పాల్గొంటోన్న కర్నూలు,నంద్యాల ఎం.పి.లు బస్తిపాటి నాగరాజు, బైరెడ్డి శబరిలు కలిసి, మర్యాదపూర్వకంగా శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత జన్మదిన వేడుకలు

మన గళం,కర్నూలు రూరల్) : పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి జన్మదిన వేడుకలు సోమవారం అత్యంత ఘనంగా జరిగాయి. నగరంలోని స్థానిక మాధవి నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఈ కార్యక్రమం జరిగింది. రాష్ట్ర మంత్రి టీజీ భరత్, నందికొట్కూరు నియోజకవర్గ శాసనసభ్యుడు గిత్త జయ సూర్య ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.



– శుభాకాంక్షలు తెలిపిన పలువురు నేతలు

## సత్తా చాటిని కర్నూలు జిల్లా క్రీడాకారులు

మనగళం, కర్నూలు సిటీ : ఆగస్టు 2,3 తేదీలలో హైదరాబాద్ ఎల్బీ స్టేడియం వేదికగా జరిగిన ఇన్విటేషనల్ హాండ్ బాల్ టోర్నమెంట్ లో కర్నూలు జిల్లా క్రీడాకారులు సత్తా చాటారు. ఏకంగా ఛాంపియన్షిప్ ను కైవసం చేసుకున్నారు. ఆంధ్ర తెలంగాణ నుంచి 20 జట్టులు పాల్గొన్నట్లు జిల్లా సంఘం కార్యదర్శి రుద్రా రెడ్డి తెలిపారు. విజేతను ఆయన అభినందించారు.



## వరల్డ్ ఛాంపియన్స్ ఆఫ్ లెజెండ్స్ విజేత దక్షిణాఫ్రికా

మన గళం : ఈఏడాది దక్షిణాఫ్రికా పట్టిందల్లా బంగారమే అవుతోంది. ఈమధ్యే ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ టైటిల్ గెలుపొందిన సఫారీ జట్టు.. వరల్డ్ ఛాంపియన్స్ ఆఫ్ లెజెండ్స్ లీగ్ విజేతగానూ అవతరించింది. ఏబీ డివిలియర్స్ (120 నాటౌట్) మెరుపు శతకంతో ప్రొటీస్ జట్టు తమ కలను సాకారం చేసుకుంది. పాకిస్తాన్ ఛాంపియన్స్‌తో జరిగిన ఫైనల్లో మిస్టర్ 360 విధ్వంసం సృష్టించాడు. కేవలం 60 బంతుల్లోనే డివిలియన్స్ సెంచరీ బాదేయగా.. దక్షిణాఫ్రికా ఛాంపియన్స్. 9 వికెట్ల తేడాతో గెలుపొందింది. దాంతో, రెండో సీజన్‌లో ట్రోఫీని అందుకున్న పాక్ రన్నరప్‌గా సరిపెట్టుకుంది. మాజీ ఆటగాళ్లు ఒక్క చోట చేరి ఆడుతున్న వరల్డ్ ఛాంపియన్స్ ఆఫ్ లెజెండ్స్‌లో దక్షిణాఫ్రికా విజేతగా నిలిచింది. లీగ్ దశ నుంచి దుమ్మురేపుతున్న సఫారీ జట్టు ఫైనల్లోనూ పంజా విసిరింది. ఇండియా ఛాంపియన్స్ సెమీస్ నుంచి వైదొలగడంతో పాకిస్తాన్ ఛాంపియన్స్‌తో తలపడిన జాక్వెస్ కలిస్ నేతృత్వంలోని ప్రొటీస్ జట్టు సూపర్ విక్టరీ కొట్టింది. తొలుత ఆడిన పాక్‌కు ఓపెనర్ షర్జీల్ ఖాన్ (76) శుభారంభం ఇచ్చాడు. మిడిలార్డర్‌లో ఉమర్ అమిన్(36), అసిఫ్ అలీ(28)లు రాణించడంతో పాక్ నిర్ణీత ఓవర్లలో రన్స్ చేసింది.

తొలి వికెట్‌కు 72 రన్స్ : అనంతరం పాక్ నిర్దేశించిన భారీ ఛేదనను సఫారీ ఓపెనర్లు ఏబీ డివిలియర్స్(120 నాటౌట్), హషీం ఆమ్లా(18) ధాటిగా ఆరంభించారు. తొలి వికెట్‌కు 72 రన్స్ కలిపిన ఈ జోడీని అజ్మల్ విడదీశాడు. అతడి బౌలింగ్‌లో ఆమ్లా షాట్‌కు యత్నించి రాయిస్ చేతికి చిక్కాడు. తొలి వికెట్ పడినా.. డివిలియర్స్ తన జోరు తగ్గించలేదు. జీన్ పాలు డుమినీ(50 నాటౌట్)తో కలిసి పాక్ బౌలర్లపై విరుచుకుపడ్డాడు. ఇద్దరూ దంచేయడంతో ప్రొటీస్ జట్టు గెలుపు దిశగా సాగింది. 12 ఫోర్లు, 7 సిక్సర్లు బాదిన డివిలియర్స్ శతకం సాధించగా.. డుమినీ సూపర్ ఫిఫ్టీతో తమ జట్టును మొదటిసారి ఛాంపియన్‌గా నిలిపారు. దాంతో, రెండో పర్యాయం టైటిల్ ముద్దాడాలనుకున్న పాక్ ఆశలు ఆవిరయ్యాయి.




## జైల్లో ఉన్న ఖైదీల కంటే హాస్టల్ లో చదువుతున్న విద్యార్థులకు మెస్ చార్జీలు తక్కువ ఇస్తున్న రాష్ట్ర ప్రభుత్వం..ఏఐఎస్ఎఫ్

మన గళం కోడుమూరు: రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ కేజీబీవీ గురుకుల మోడల్ హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి పిలుపు భాగంగా గత పది రోజులుగా కోడుమూరు పట్టణ, మండల పరిధిలో ఉన్న ప్రతి హాస్టల్ ను సందర్శించి, విద్యార్థులతో కలిసి వారి సమస్యలు అడిగి తీసుకొని ఈరోజు ప్రభుత్వ %దీజ, రాజ%, సాంఘిక సంక్షేమ వసతి గృహాలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని స్థానిక కోడుమూరు మండల కేంద్రంలో నున్న %వీ=ా% ఆఫీస్ లో జరుగుతున్న "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంలో అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి మండల తహసిల్దార్ నాగరాజుకు సమస్యలతో కూడిన వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి బి.రంగస్వామి మాట్లాడుతూ పది రోజులపాటు ప్రతి హాస్టల్లో అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ నాయకులు సందర్శించారని ఏ హాస్టల్ వెళ్లిన సమస్యలతో విద్యార్థులు స్వాగతం పలుకుతున్నాయని తెలిపారు. కోడుమూరు పట్టణంలో కొన్ని సంవత్సరాలుగా కొనసాగుతున్న ప్రభుత్వ బీసీ బాలుర ప్రీమెట్రిక్ హాస్టల్ మూతబడి విద్యార్థులు వారి చదువుల కోసం వేరే ప్రాంతాలకు వెళ్లే పరిస్థితి ఏర్పడింది. రాష్ట్ర ప్రభుత్వం వాటికి నిధులు కేటాయించి మరమ్మతులు చేసి హాస్టల్ ను పున:ప్రారంభిస్తే కొన్ని వందల మంది విద్యార్థులు ఉండడానికి అవకాశం ఉందన్నారు. కోడుమూరు పట్టణంలో ఉన్న బీసీ బాలికల ప్రీమెట్రిక్ హాస్టల్లో 150 మందికి పైగా విద్యార్థులు ఉంటే కేవలం 5 రూములు మాత్రమే ఉన్నాయి. తాగునీరు లేక బయటకు వెళ్లే పరిస్థితి ఉంది. కోడుమూరు మండలం వర్కూరు గ్రామంలో ఉన్న బీసి బాలుర కళాశాల హాస్టల్ అద్దె భావనంలో కొనసాగుతుంది. సొంత భవనం ఏర్పాటు చేయాలన్నారు మండలంలో అమడగుంట్ల గ్రామంలో ఉన్న బిసి బాలుర ప్రీమెట్రిక్ హాస్టల్ కు కంపోడ్ వాల్ లేక, కిటికీలు లేక దోమలతో విద్యార్థులకు విష జ్వరాలు వస్తున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం హాస్టల్ విద్యార్థులకు జైల్లో ఉన్న ఖైదీలకు వంద రూపాయలకు పైగా రోజుకు బడ్జెట్ కేటాయిస్తుంటే హాస్టల్లో చదువుతున్న విద్యార్థులకు 53 రూపాయలు మాత్రమే కేటాయించడం దారుణం అన్నారు.. పెరిగిన ధరలకు అనుగుణంగా మిస్ చార్జీలు కాస్మోటిక్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. జిల్లాలో చాలా హాస్టల్స్ కు విద్యార్థులకు సరిపడ గదులు మరుగుదొడ్లు స్నానపు గదులు లేవని వాటిని నిర్మించాలని పేర్కొన్నారు. చాలా హాస్టల్స్ లో మినరల్ వాటర్ ప్లాంట్ లేని పరిస్థితి ఉందన్నారు విద్యార్థులకు సరిపడా స్నానపు గదులు లేక ఆరు బయట స్నానపు చేస్తున్న పరిస్థితి జిల్లాలో నెలకొందన్నారు. చాలా హాస్టల్లో విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించలేదని పేర్కొన్నారు.. ప్రభుత్వ హాస్టల్స్ లో వార్డెన్ లో స్థానికంగా ఉండకుండా, అక్కడ పనిచేస్తున్న వంట మనసులు హాస్టల్లో నడుపుతున్నారు వార్డెన్లు ఉదయము సాయంత్రము లేదంటే వారానికి రెండు సార్లు మూడుసార్లు వెళ్తూ వస్తున్నారు తప్ప



హాస్టల్లో అక్కడే చాలా వార్డెన్స్ జిల్లాలో లేకుండా ఉన్నారని తెలిపారు. హాస్టల్స్ లో స్థానికంగా లేనటువంటి వార్డెన్లపైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లాలో చాలా హాస్టల్స్ కు రెగ్యులర్ వార్డెన్స్ లేక ఇన్చార్జిలో వార్డెన్లు ఉంటున్నారని తెలిపారు. హాస్టల్స్ లో ఖాళీగా ఉన్న కుక్ ట్యూటర్ వాచ్మెన్ పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు ప్రభుత్వ హాస్టల్ తెరిచి మూడు నెలలు కావొస్తున్న ట్రంకు, పెట్టలు, దుప్పట్లు ఇంతవరకు రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వలేదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆరు లక్షలకు పైగా హాస్టల్ విద్యార్థులు విద్యను అభ్యసిస్తూ ఉంటే వారికి సరైనటువంటి సౌకర్యాలు కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని పేర్కొన్నారు కేజీబీవీ గురుకుల మోడల్ హాస్టల్స్ లో ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులు భర్తీ చేసి వాటిలో ఉన్నటువంటి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పేద విద్యార్థుల హాస్టల్ సమస్యలు పరిష్కరించకపోతే ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ వినతిపత్రా సమర్పణలో ఏఐఎస్ఎఫ్ కోడుమూరు మండల అధ్యక్ష, కార్యదర్శి డి.వీరేంద్ర, ఎస్.అల్తాఫ్ బాషా మండల నాయకులు మాబు, అశోక్ తదితరులు పాల్గొన్నారు

## జో రూట్ రికార్డులు పర్వం..! భారత్‌పై పదమూడో సెంచరీ

మన గళం సుదీర్ఘ ఫార్మాట్‌లో ఇంగ్లండ్ క్రికెటర్ జో రూట్ రికార్డులు పర్వం లిఖిస్తున్నాడు. స్వదేశంలో జరుగుతున్న ఐదు మ్యాచ్‌ల అండర్సన్ %-% టెండూల్కర్ ట్రోఫీలో శతకాల మోత మోగిస్తున్న అతడు.. సిరీస్‌లో కీలకమైన ఓవల్ మైదానంలోనూ సెంచరీ బాదాడు. ఆకాశ్ దీప్ ఓవర్లో డబుల్స్ తీసి.. భారత్‌పై పదమూడో వందతో చరిత్ర సృష్టించాడు రూట్. తద్వారా ఒకే జట్టుపై అత్యధిక రన్స్ చేసిన మూడో ఆటగాడిగా రూట్ రికార్డు నెలకొల్పాడు. ఈ జాబితాలో డాన్ బ్రాడ్‌మన్ ముందున్నాడు. ఈ దిగ్గజ ప్లేయర్ ఇంగ్లండ్‌పై ఏకంగా 19 సెంచరీలు కొట్టాడు. వెస్టిండీస్‌పై 13 శతకాలు సాధించిన భారత లెజెండ్ సునీల్ గవాస్కర్ రెండో స్థానంలో కొనసాగుతున్నాడు. జట్టుకు అవసరమైన సమయంలో బ్యాటుతో బదులిచ్చే రూట్ ఓవల్‌లో వందతో అలరించాడు. భారత బౌలింగ్ దళాన్ని అసహనానికి గురి చేస్తూ టీ బ్రేక్ తర్వాత అతడు సెంచరీ పూర్తి చేసుకున్నాడు. సుదీర్ఘ ఫార్మాట్‌లో అతడికిది 39వ శతకం. ఓవల్ టన్‌తో రూట్ శ్రీలంక వెటరన్ కుమార సంగక్కర రికార్డును బ్రేక్ చేశాడు.




ప్రస్తుతం అత్యధిక శతక వీరుల జాబితాలో అతడు నాలుగో స్థానంలో కొనసాగుతున్నాడు. ఓవరాల్‌గా 51 సెంచరీలతో సచిన్ టెండూల్కర్ టాప్‌లో ఉండగా.. దక్షిణాఫ్రికా మాజీ ఆల్‌రౌండర్ జాక్వెస్ కలిస్(45) రెండో స్థానంలో,. ఆస్ట్రేలియా మాజీ సారథి రికీ పాంటింగ్(41) మూడో ప్లేస్‌లో ఉన్నారు. స్వదేశంలో బ్యాట్‌తో హడలెత్తించే రూట్ .. అత్యధికంగా 24 సార్లు మూడంకెల స్కోర్ అందుకోవడం విశేషం. పాంటింగ్, కలిస్, జయవర్ధనేలు 23 శతకాలతో రెండో స్థానంలో కొనసాగుతున్నారు.

## పాక్‌పై విండీస్ ఉత్కంఠ విజయం హెూల్డర్ ఆల్‌రౌండ్ షో

మన గళం వెస్టిండీస్ ఎట్టకేలకు గెలుపు బాట పట్టింది. ఆస్ట్రేలియాతో టెస్టు, టీ20 సిరీస్‌ల్లో వైట్‌వాష్ ఎదుర్కొన్న విండీస్..పాకిస్థాన్‌పై సమిష్టి ప్రదర్శనతో సత్తాచాటింది. ఆదివారం తెల్లవారుజామున(భారత కాలమానం ప్రకారం) జరిగిన రెండో టీ20లో 2 వికెట్ల తేడాతో పాక్‌పై ఉత్కంఠ విజయం సాధించింది. దీంతో మూడు మ్యాచ్‌ల సిరీస్ కాస్తా ప్రస్తుతం 1-1తో సమమైంది. పాక్ నిర్దేశించిన 134 పరుగుల లక్ష్యఛేదనలో విండీస్ 8 వికెట్లు కోల్పోయి 135 పరుగులు చేసింది. ఓపెనర్లు అలిక్ అతానజె(2), జెవెల్ అంద్రూ(12) ఘోరంగా విఫలమవగా, కెప్టెన్ షాయ్‌హెూప్(21), రోస్టన్ చేజ్(16), మోతీ(28) జట్టును పోటీలో నిలిపారు. చివర్లో రొమారియో షెఫర్డ్(15)తో కలిసి జాసన్ హెూల్డర్(16 నాటౌట్) జట్టును గెలుపు తీరాలకు చేర్చాడు. చివరి బంతికి ఫోర్ కొట్టిన హెూల్డర్ జట్టుకు ఉత్కంఠ విజయాన్ని అందించాడు. నవాజ్, సయిమ్ ఆయూబ్ రెండేసి వికెట్లు తీశారు. అంతకుముందు హెూల్డర్(4-19) ధాటికి పాక్ నిర్ణీత 20 ఓవర్లలో 133-9 స్కోరు చేసింది. హసన్ నవాజ్(40), ఫకర్ జమాన్(20) రాణించారు. హెూల్డర్ బౌలింగ్ ధాటికి పాక్ బ్యాటర్లు క్రీజులో నిలదొక్కుకోలేకపోయారు. ఆల్‌రౌండ్ ప్రదర్శనతో జట్టును గెలిపించిన హెూల్డర్‌కు 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' దక్కింది. ఇరు జట్ల మధ్య నిర్ణయాత్మక మూడో టీ20 సోమవారం జరుగనుంది.





Editor, Printed, Published and Owned by S. T. KHALEEL BASHA. H.NO. 46-156-E2, BUDHAVAR PETA, KURNOOL DIST. A.P. - 518004.
PRINTED AT G.K PUBLICATIONS, BANDIMETTA STREET, KURNOOL DIST. AP- 518004, RNI : APTEL/ 2017/74310